# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజూల దాసు

తెలంగాణ మంగళవారం, 24 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 331 పేజీలు 08 వెల : 6/-




## కోర్టు తీర్పు ప్రకారం స్థానిక ఎన్నికలు

- రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు అన్ని చర్యలు
- చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు ట్రిబుల్‌ఆర్‌కు ఆమోదం
- తెలంగాణ స్పోర్ట్స్ పాలసీకి ఆమోదం
- కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలు
- రాష్ట్రవ్యాప్తంగా రైతుభరోసా విజయోత్సవాలు
- మంత్రివర్గ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో వెనక్కి తగ్గం. చట్టబద్ధంగా రాష్ట్రానికి రావాల్సిన ఒక్క నీటి చుక్కను కూడా వదిలిపెట్టం. ఈ మేరకు జులై మొదటి వారంలో కేంద్రం వద్ద జరిగే చర్చల్లో బలమైన వాదనలు వినిపించాలి" అని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయిం చింది. అలాగే కాళేశ్వరం అవినీతిపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అడిగిన సమాచారాన్ని నిర్దేశిత గడువులోగా అందించేందుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆ వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి మీడియాకు వివరించారు. గత బీఆర్ఎస్ సర్కార్ 2016లో అపెక్స్ కమిటీలో 400 టీఎంసీలను లిఫ్ట్ చేయడానికి ఏపీకి అనుమతి ఇచ్చిందనీ, వాస్తవాలను పక్కన పెట్టి బనకచర్ల బంకను తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని మంత్రులు చెప్పారు. ఈ ప్రాజెక్టు విషయంలో చట్టపరంగా, న్యాయపరంగా ముందుకెళ్లాలని మంత్రివర్గం నిర్ణయిం చింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఈనెల 30లోపు కమిషన్‌కు మినిట్స్‌తో సహా పూర్తి వివరాలు ఇవ్వాలని నిర్ణయించారు. 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా నూతన క్రీడా పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. క్రీడా కోటాలో రిజర్వేషన్లు పెంచాలని, క్రీడాకారులను ప్రోత్సహించేలా పారితోషికాలు ఇవ్వాలని నిర్ణయించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ., మేర ట్రిబుల్ ఆర్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంగళవారం నాటికి రైతులందరికీ రైతుభరోసా పూర్తవుతుందనీ, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల మొత్తాన్ని రైతులకు అందజేశామని మంత్రులు తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం

## తొమ్మిది రోజుల్లో

# రూ.9 వేల కోట్లు



- రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి
- ఇది ప్రజాప్రభుత్వ ఘనత
- 'రైతు భరోసా' పై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సోమవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసాను ప్రజా ప్రభుత్వం రైతుల కు అందించిందని చెప్పారు. మహిళలకు ఉ చిత బస్సు, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, రైతులకు ఉచిత కరెంట్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, పేదలకు సన్నబియ్యం వంటి పథకాలను అమలు చేస్తున్నదని గుర్తుచేశారు. రైతుభరోసా అమలుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అమలు చేస్తున్నట్టు చెప్పారు. గతంలో ఎకరాకు రూ.10 వేలుంటే రూ.2 వేలు పెంచి రూ.12 వేల చొప్పున ఇస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో కోటి 49 లక్షలా 39 వేలా 111 ఎకరాలకు రైతు భరోసా అందుతున్నట్టు చెప్పారు. గతంలో 5, 10 ఎకరాలకు మాత్రమే అని పరిమితులు ఉండేవన్నారు. ప్రజా ప్రభుత్వంలో అవేమీ లేకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా ఇస్తున్నట్టు తెలిపారు. 'రైతు భరోసా' చెల్లింపును 9 రోజుల్లోనే పూర్తి చేసినట్టు ప్రకటించారు. 16న మొదలు పెట్టామనీ, 24తో పూర్తవుతుందని తెలిపారు. ముగింపు రోజున రైతు వేదికల వద్ద రైతులను సమావేశ పరిచి, సచివాలయం నుంచి సీఎం, మంత్రులు సందేశాలిస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.



## అమెరికాపై ఇరాన్ ప్రతీకారం

**టెహ్రాన్ :** గల్ఫ్ దేశం దోహాలోని అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ భీకర దాడికి దిగి ంది. ఆ రు క్షిపణులతో ఖతార్‌లోని పలు అమెరికా స్థావరాలను ఎంచుకుని దాడి జరిపింది. ఖతార్ రా జధాని అయిన దోహా బాంబు పేలుళ్లతో దద్దరిల్లింది. అమెరికా దాడులకు ప్రతీకారంగా 24 గంటల్లో పలు ప్రాంతాల్లోని అమెరికా సైనిక స్థావరాలు ఇతర కేంద్రాలపై దాడులకు దిగుతామని ఇరాన్ సోమవారం హెచ్చరించింది. వెను వెంటనే ఖతార్‌పైకి దాడులకు పాల్పడింది. ఆపరేషన్‌బేషరతు ఫతా పేరిట ఈ దాడి నిర్వహించింది. వరుసగా సాగిన ఆరుక్షిపణి దాడులతో ప్రస్తుత పశ్చిమాసియా యుద్ధం మరిన్ని ప్రాంతాలకు విస్తరించే ముప్పు ఏర్పడింది. ఇరాన్ బెదిరింపుల నేపథ్యంలో ముందుగానే దోహా తమ గగనతలం నుంచి విమానాల రాకపోకలను నిలిపివేసింది. దీనితో పలు అంతర్జాతీయ విమానాలకు బ్రేక్‌లు పడ్డాయి. దోహా శివార్లలోని అల్ ఉడెడ్ వైమానిక స్థావరం వద్ద 10000 మంది అమెరికా సైనికులు ఉంటారు. దీనిని యుఎస్ సెంట్‌కామ్ స్థావరంగా వ్యవహరిస్తారు. ఇక్కడ బ్రిటిష్ సైన్యం కూడా విధుల్లో ఉంటుంది. ఖతార్‌లోని అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ దాడిపై వెంటనే ప్రెసిడెంట్ ట్రంప్ స్పందించారు.

## నేడు రైతు నేస్తం..

- సచివాలయం ఎదుట సాయంత్రం ఆరుగంటలకు వేడుక
- హాజరుకానున్న సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రాష్ట్రంలో– సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా చెల్లిస్తున్నట్లు వ్యవసాయశాఖ – మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటివరకు 67.01 లక్షల మంది రైతుల ఖాతాలలోకి రూ. 8,284.66 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసినట్టు మంత్రి వెల్లడించా రు. సోమవారం సచివాలయం ఎదురుగా ఉన్న స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం సాయంత్రం జరుగనున్న రైతు నేస్తం వేడుక ఏర్పాట్లను రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారా వు, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితరులతో కలిసి మంత్రి తుమ్మల పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎకరాల తో సంబంధం లేకుండా సాగులో ఉన్న మి గతా భూములకు రైతుభరోసా నిధుల ప్ర క్రియను మంగళవారం వరకు పూర్తి చేస్తామని ప్రకటించారు. జూన్ 16వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన రైతుభరోసా ఇచ్చిన మాట ప్రకారం తొమ్మిది రోజుల్లోనే వానాకాలం రైతుభరోసా ప్రక్రియను పూర్తి చేసి, రైతులపై తమకున్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నామని మంత్రి తుమ్మల వివరించారు.రైతుభరోసా నిధులను ఇచ్చిన మాట



ప్రకా రం తొమ్మిది రోజుల్లో పూర్తి చేసిన సందర్భంగా రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఉన్న స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద రైతుపండగ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆరు గంటలకు జరిగే ఈ రైతుపండుగ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పాల్గొంటారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు రైతులతో కలిసి వారి వారి నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల్లో పెద్దఎత్తున పాల్గొని రైతుపండగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు.




## ఏడాదిన్నర అవుతున్నా..

# ఏం చేస్తున్నారు?

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :


స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హై కో ర్టు తీర్పును రిజర్వు చేసింది. రాష్ట్రంలోని సర్పంచ్‌ల పదవీ కాలం జనవరి 31, 2024వ తేదీన ముగిసింది. నాటి నుంచి ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ పాలన కొనసాగుతోంది. ఈ క్రమంలో పదవీకాలం ముగిసిన ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలన్న నిబంధన మేరకు నల్గొండ, ని ర్మల్, జనగాం, కరీంనగర్ జిల్లాలకు చెందిన ఆరుగురు వ్యక్తులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సోమవారం జస్టిస్ మాదవిదేవి వి చారణ చేపట్టారు. గత డిసెంబర్‌లో జరిగిన విచారణలో ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా తేదీలు వెల్లడిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ దానికి అనుగుణంగా ఎలాంటి చర్యలు చేపట్టలేదని పిటిషనర్ల త రపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. పంచాయతీలకు పాలక వర్గం లే కుండా ఉండవద్దని సుప్రీం కోర్టు తీర్పులు చెపుతున్నట్లు వారు కోర్టుకు తెలిపారు. నిబంధనల ప్రకారం ఎన్నికలైనా నిర్వహిం చండి, లేదా పాత సర్పంచులనే కొనసాగించాలని పిటిషనర్లు తమ వాదనను వినిపించారు. దీనిపై రా ష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం తమ వాదనలు వినిపించగా, పంచాయతీల పదవీ కాలం ముగిసి ఏడాదిన్నర అవుతున్నా ఏం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్ని రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తారో చెప్పాలని ధర్మాసనం ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని

## రఘునందన్.. నిన్ను చంపేస్తాం

- బీజేపీ ఎంపీకి మావోయిస్టుల పేరిట బెదిరింపు ఫోన్‌కాల్
- డీజీపీ, సంగారెడ్డి ఎస్పీకి రఘునందన్‌రావు ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

బీజేపీ నేత, మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు మావోయిస్టుల పేరిట బెదిరింపు ఫోన్‌కాల్ వచ్చింది. సోమవారం మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలో ఓ పాఠశాలలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి రఘునందన్ హాజరై మధ్యాహ్న భోజనం చేస్తుండగా ఫోన్ చేసిన ఆగంతకుడు, "జాగ్రత్తగా ఉండు...లేదంటే నిన్ను ఈరోజే చంపేస్తాం' అంటూ హెచ్చరించాడు. తాను ఎంపీ పీఏను మాట్లాడుతున్నానని చెప్పగానే కాల్ కట్ చేశాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే మళ్లీ కాల్ చేసి, "మీ ఎంపీని ఈరోజు చంపేస్తారు. మధ్యప్రదేశ్ నుంచి దళాలు వస్తున్నాయి. రాత్రి 12 గంటల వరకు చేరుకుంటారు. జాగ్రత్తగా ఉండమని చెప్పు" అంటూ హెచ్చరించాడు. రెండోసారి వచ్చిన ఫోన్‌కాల్ సంభాషణను రఘునందన్‌రావు రికార్డు చేయించారు. వెంటనే డీజీపీతోపాటు సంగారెడ్డి ఎస్పీకి ఫోన్‌ద్వారా ఫిర్యా దు చేశారు. కాగా, ఈ కాల్‌ను ఇంటర్నెట్ నుంచి చేసినట్లుగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు సంగారెడ్డి ఎస్పీ పరితోశ్ పంకజ్.. ఎంపీకి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై పోలీసులు ప్రత్యేక



బృందాలతో విచారణ జరుపుతున్నారు. ఆగంతకుడు మధ్యప్రదేశ్ అంటూనే స్పష్టమైన తెలుగులో మాట్లాడడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎవరైనా ఆకతాయిలు ఫేక్ కాల్ చేశారా? లేక రఘునందన్ అంటే పడనివాళ్లు ఈ పనికి పాల్పడ్డారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 24-06-2025


## జాజుల శ్రీనివాస్ గౌడ్ సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త -సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

హైదరాబాదులో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించిన బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్ ఈ కార్యక్రమంలో బీసీ నేతలు దూసరి వెంకటేష్ గౌడ్ ట ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం గజం శ్రీకాంత్ బొల్లెపల్లి నవీన్ తరుణ్ నవీన్,బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్, బీసీ సంక్షేమ మండల అధ్యక్షులు సంస్థాన్ నారాయణపురం

## లక్ష్మి మృతి పట్ల పలువురి నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



నాగులవంచ గ్రామంలో కందిమళ్ల కాశయ్య భార్య లక్ష్మీ అనారోగ్య కారణాల వల్ల మరణించినారు. లక్ష్మీ మృతి పట్ల రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు ,గౌడ సంఘం నాయకులు నివాళులర్పించారు. కార్య క్రమంలో అంబటి వెంకటేశ్వరరావు, మడుపల్లి భాస్కర్, కన్నెబోయిన గోపి, అంబటి శాంతయ్య, సిలివేరు సైదులు, వంకాయలపాటి లచ్చయ్య ,అంబటి వెంకటి, మునుకుంట్ల సుబ్బారావు,వంకాయలపాటి సత్యనారాయణ,ఆలస్యం బసవయ్య,కొండ గోపి,నారగాని శ్రీను,బైరు శ్రీరాములు,మడుపల్లి నాగేశ్వరరావు,నన్నక అప్పారావు, కాసాని బాల కుమార్ గౌడ్,కందిమల్ల పుల్లయ్య, బైరు వెంకటేశ్వర్లు గౌడ్ , కందిమల్ల శివ గౌడ్, బైరు వెంకట్ గౌడ్,కందిమల్ల నారాయణ ,కందిమల్ల రామారావు ,అనగాని మంగయ్య, అనగాని వీరబాబు, వెచ్చ మంగపతి రావు, బైరు రామయ్య, అనగాని శ్రీను, అనగాని ఎల్లయ్య,కందిమల్ల బుల్లయ్య,సిలివేరు శంకర్, కందిమల్ల వీరబాబు,రొయ్యల వెంకట నరసయ్య, అంబాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని 11 మొక్కలను నాటడం జరిగింది. ప్రతి గ్రామాలలో బిజెపి ఒక్కో కార్యకర్త 11 మొక్కలను నాటాలని కోరారు. చింతకాని మండలంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండా గోపి ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, శ్రీ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఆ మహనీయుడికి పూలమాలలు వేపించడం జరిగింది. ఫోన్ మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ భారతదేశనీకి చెందిన ఒక ప్రముఖ రాజకీయ న్యాయవాది మరియు విద్యావేత్త అతను భారతీయ జనసంగ్ వ్యవస్థాపకుడు మరియు స్వతంత్ర అనంతరం మంత్రివర్గంలో పరిశ్రమల మరియు సరఫరా మంత్రిగా పనిచేశారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదాని వ్యతిరేకించారు. ఒకే దేశం ఒకే పతాకం ఒకే రాజ్యాంగం నినాదాన్ని ఇచ్చారు. కలకత్తా విశ్వవిద్యాలయం యొక్క వైస్ ఛాన్సర్ గా పని చేశారు. 1953లో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో అరెస్ట్ అయిన తర్వాత ఆకస్మికంగా మరణించారుని వారు దేశానికి ఎనలేని సేవలు అందించారని మాట్లాడటం జరిగింది. ఈ ప్రధాన కార్యదర్శిలు ఇమ్మడి సత్యనారాయణ ,గోదా మంగయ్య, జిల్లా నాయకులు కొరిపెల్లి శ్రీను గారు,షేక్ సిద్దుమియా, ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, బూత్ అధ్యక్షులు హరికృష్ణ,పులి ప్రవీణ్, పరిచగాని ఎల్లయ్య,బక్క శ్రీను,దేశ్రన్నీ గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరం




టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని సోమవారం రోజు లొంక తండా దప్పుతాండలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆప్తాల్మిక్ అధికారి హరికిషన్ రావు, ఆర్ బి ఎస్ కే డాక్టర్ గౌతమి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ శిబిరంలో పరీక్షించిన చిన్నారుల సంఖ్య 76 అని తెలిపారు. దృష్టిలోపం ఉన్న పిల్లలను గుర్తించి మందులు పంపిణీ చేశామన్నారు. మెల్లకన్ను లోపం ఉన్న చిన్న పిల్లలను గుర్తించి జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జయసుధ మరియు అంగన్వాడీ టీచర్ లత చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# పేదల భూములను కాపాడాలని సిపిఎం ఆందోళన

### సిపిఎం జిల్లా నాయకులు మోతి రామ్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి




కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో పేద దళిత, గిరిజనులు సాగు చేసుకుంటున్న భూమిని స్థానిక భూ స్వాములు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనికి రెవెన్యూ అధికారులు సహకరిస్తున్నారని ఆరోపిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రేణుక చౌహాన్‌కు భూసాగుదారులు, సిపిఎం నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు..గత ఐదు నుండి ఆరు సంవత్సరాలుగా మతు సంఘం శివారులోని సర్వే నెంబర్లు 119, 175లలో సుమారు 45 ఎకరాల ప్రభుత్వ భూమిని 40 మంది దళిత, గిరిజన కుటుంబాలు సాగు చేసుకుంటున్నాయని సిపిఎం నాయకులు తెలిపారు. అయితే, వందల ఎకరాల భూమి కలిగిన రంగారావు, రాజేందర్ రావు, ఆనందరావు, విష్ణు రావు అనే పెత్తందారులు ఈ భూమిని బలవంతంగా లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులో సదరు భూస్వాములు ఈ భూమికి పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవడమే ఇందుకు నిదర్శనమని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోతి రామ్ నాయక్ పేర్కొన్నారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు, పోలీసులు భూస్వాములకే వత్తాసు పలుకుతున్నారని నాయక్ విమర్శించారు. ప్రభుత్వ భూమిని భూస్వాములకు కాకుండా, భూమిలేని నిరుపేదలకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అక్రమ ప్రయత్నాలను అడ్డుకోకపోతే, సిపిఎం ఆధ్వర్యంలో ఆ భూముల్లో తామే నాగలి దున్ని విత్తనాలు వేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ భూ వివాదంపై ఇప్పటికే పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వాధికారులు, పోలీసులు తక్షణమే జోక్యం చేసుకుని, పేదల భూములను కాపాడాలని, భూస్వాములను ఆ భూముల దరిదాపుల్లోకి రాకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గైనీ సాయిలు, భూపాల సంగవ సురేష్, రాములు, పోతంగల్ సాయిలు, రాజు, లక్ష్మణ్, కిషన్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భూసాగు దారులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల అమ్మకాలు..

### విద్యాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి : పిడిఎస్‌యు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బీర్కూర్ మండల విద్యాధికారి వెంకన్న సార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు (ఎస్) జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్ మాట్లాడుతూ స్థానిక బీర్కూర్ మండల కేంద్రంలో గల ప్రైవేట్ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. ఒకటవ తరగతి పుస్తకాలకే దాదాపు 3000 నుండి 4000 ల రూపాయలు వసూలు చేస్తున్నారు. దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లి తండ్రులు స్కూల్ ఫీజులకే చాలా రకాల ఇబ్బందులు ఎదురుకుంటున్న వారికీ, పుస్తకాల కొనుగోలుకు మరోసారి అధిక అప్పులకు గురవుతున్న సందర్భలు విద్యార్థుల తల్లి తండ్రులకు ఎదురావుతున్నాయి. మండల కేంద్రంలో ఉన్న శ్రీ సాయి పబ్లిక్ స్కూల్, సన్ వే స్కూల్, సన్ రైజ్ స్కూల్, డాన్ బస్కో స్కూల్ లపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఇప్పటి వరకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు అధిక ధరలకు అమ్మిన పాఠ్యపుస్తకాల డబ్బులను తిరిగి విద్యార్థులకు ఇచ్చే విధంగా విద్యాధికారి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పై తెలియజేయడం జరుపుతూ, తగిన చర్యలు చెప్పడతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు (ఎస్) నాయకులు సాయికుమార్ పాల్గొన్నారు.

## గాంధారిలో వైద్య సేవలకు గుర్తింపు డాక్టర్ జయప్రకాష్‌కు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారిలోని కృష్ణ మందిర పూజారి మహంతి శ్రీ మచాలే బాబాకు విజయవంతంగా శస్త్రచికిత్స చేసి, సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ చేసిన సందర్భంగా స్థానిక శ్రీ సాయి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జయప్రకాష్‌ను ఘనంగా సన్మానించారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మహంతి శ్రీ మచాలే బాబాగారికి డాక్టర్ జయప్రకాష్ 15 రోజుల క్రితం శస్త్రచికిత్స నిర్వహించారు. చికిత్స అనంతరం ఆయన సంపూర్ణంగా కోలుకోవడంతో సోమవారం రోజు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా, తనకు నూతన జీవితాన్ని ప్రసాదించిన డాక్టర్ జయప్రకాష్ పట్ల కృతజ్ఞతాభావంతో మహంతి శ్రీ మచాలే బాబాగారు ఆయన్ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మచాలే బాబా మాట్లాడుతూ,...డాక్టర్ జయప్రకాష్ గారు దేవుడి రూపంలో వచ్చి నాకు ప్రాణం పోశారు. వారి వైద్యనై పుణ్యం, ఆసుపత్రి సిబ్బంది అందించిన సేవలు మరువలేనివి" అని కొనియాడారు. శస్త్ర చికిత్స తర్వాత కోలుకునే సమయంలో తనకు అండగా నిలిచిన నర్సులు, ఇతర సిబ్బందికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం, గాంధారి మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్, మందిర పూజారి శాస్త్రి బాబా, అర్చనా దీదీ, శ్రీ సాయి హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో సోమవారం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతిని పురస్కరించుకుని, భారతీయ జనతా పార్టీ (బిజెపి) గాంధారి మండల శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి, పార్టీకి చేసిన సేవలను స్మరించుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు జువ్వాడి శ్రీకాంత్ మాట్లాడుతూ. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలు నేటికీ దేశానికి మార్గ దర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆయన ప్రవేశపెట్టిన "అంత్యోదయ" స్ఫూర్తితోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తోందని కొనియాడారు. ఆయన సిద్ధాంతాలను ప్రతి కార్యకర్త ఆచరించి, దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సీనియర్ నాయకులు సి. హెచ్. సాయిబాబ, మండల అధ్యక్షులు మధుసూదన్, ఇతర నాయకులు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలకు మూలపురుషుడైన దీన్ దయాల్ ఉపాధ్యాయ చూపిన మార్గంలో పయనించి, పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, గంగి రమేష్, సంజీవ్, సాయిలు, నవీన్ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని సోమవారం నాడు స్థానిక. మండల విద్యాధికారి నాగేశ్వరరావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బాన్సువాడ పట్టణంలో విచ్చలవిడిగా విద్యాసంస్థలు వెలబడుతున్నాయని వాటికి ఎలాంటి పర్మిషన్లు లేకుండా తరగతులు నిర్వహిస్తున్నారని అలాంటి స్కూల్లో పైన చర్యలు ప్రైవేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాల పేరిట విచ్చలవిడిగా డబ్బులు తీసుకుంటున్నారని అలాంటి స్కూల్లో పైన చర్యలు తీసుకోవాలని అధిక పీసులు వసూలు చేయడంవల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు చదువును మధ్యలో ఆపేసే పరిస్థితి ఏర్పడిందని అలాంటి పాఠశాల పైన శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో..పర్యావరణ కోకన్వీనర్ ప్రకాష్ పటేల్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్ బాన్సువాడ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షులు పైడిమాల లక్ష్మీనారాయణ , జిల్లా సెక్రెటరీ పయ్యల శంకర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి,.కిసాన్ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి , రుద్రూర్ మండల అధ్యక్షులు హరి , బీర్కూర్ మండల అధ్యక్షులు సాయి కిరణ్, బాన్సువాడ పట్టణ మాజీ అధ్యక్షులు ప్రసాద్, బాన్సువాడ జనరల్ సెక్రెటరీ అందే చిరంజీవి, బాన్సువాడ పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, గుడుగుట్ల అనిల్ కుమార్ అలాగే బీర్కూర్ జనరల్ సెక్రెటరీ యోగేష్ , బాన్సువాడ కార్యకర్తలు చీకట్ల రాజు, భాస్కర్ రెడ్డి, విశాల్, డీజే సాయి తదితరులు, పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఎన్నో ఏళ్ల కల.. సాకారమవుతున్న వేళ

## బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం వజ్జేపల్లి, ఉత్తునూర్ గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్ల నుండి బీటీ రోడ్డు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయా గ్రామాల ప్రజలు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల కోరిక మేరకు ఒక కోటి 30 లక్షల నిధులు మంజూరు చేశారు. సోమవారం బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్ల కల సాకారం అవుతున్నందుకు ఆయాగ్రామల ప్రజలు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాలుగా ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ఒక్క డబుల్ బెడ్ రూం ఇల్లు కూడా నిర్మించలేదని, కాని కాంగ్రెస్ ప్రభుత్వం



ఏర్పడిన 20 నెలల్లో మన నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు మంజూరైన విషయం గుర్తు చేశారు. అలాగే కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనుల కొరకు ₹23 కోట్ల నిధులు మంజూరయ్యాయని, నూతన రిజర్వాయర్ల నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల కోసం ప్రభుత్వ అధికారులతో మరియు మంత్రితో చర్చలు జరిపినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో 50 కోట్ల నిధులతో నూతన సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని వివరించారు.వచ్చే రోజుల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి మరిన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధి జరిగేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సంగ్య నాయక్, మండల అధ్యక్షులు సంగారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు లింగ గౌడ్, గ్రామ అధ్యక్షులు చిన్నన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## గిరిజన బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ



గిరిజన బాలికల గురుకుల పాఠశాల ను సోమవారం నాడు ఆకస్మిక తనిఖీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. నసారుల్లాబాద్ మండలం దుర్కి గ్రామ శివారులో గల గిరిజన బాలికల గురుకుల పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసి మౌలిక వసతుల ఏర్పాట్లను అడిగి తెలుసు కున్నారు విద్యార్థినిలతో మాట్లాడుతూ మెనూ ప్రకారంభోజనంవిద్యాబోధన పలు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల క్రితం రాత్రి విధి నిర్వహణలో పాఠశాల ఆవరణ లో మృతి చెందిన ఉపాధ్యాయురాలు శ్రీమ తి మామిడి స్వప్న మృతికి సంతాపంగా రెండు నిముషాలు మౌనంపాటించారు. ప్రజా ప్రతినిధులు నాయకులు పోచారం వెంట ఉన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలను సందర్శించిన పోచారం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంలో గల మహాత్మాగాంధీ జ్యోతిబాపూ లే బిసి గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం 26 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణం కొరకు భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసులబాలరాజు.ఈకార్యక్రమంలో ఆర్డీవో సత్యనారాయణ రెడ్డి , ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు దుర్గం శ్యామల , పంచాయత్ రాజ్ అధికారులుప్రజాప్రతినిధులు నాయకులు, పాల్గొన్నారు.

## సీఎం ఆర్ఎస్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో బాన్సువాడ నియోజక వర్గంలోని 107 మందికి ముఖ్యమంత్రి సహాయ నిది (సీఎం ఆర్ ఎఫ్) లబ్ధిదారులకు రూ 35,41,00,0 ల చెక్కులను సోమవారం నాడు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల రాజు.మండలాల వారిగా సీఎం ఆర్య లబ్ధిదారుల వివరాలు బాన్సువాడ గ్రామీణ మండలం 21 మంది సీఎం ఆర్ ఎఫ్లబ్ధిదారులకు రూ5,35,000/. బాన్సువాడ మున్సిపాలిటీ 8 లబ్ధిదారునికి సీఎం ఆర్ ఎఫ్ రూ 2,57,500.బిర్కూర్ మండలం 11 మంది సీఎం ఆర్ ఎఫ్లబ్ధిదారులకు రూ4,41,000.నసురుల్లబాద్ మండలం 06 మంది లబ్ధిదారులకు రూ1,88,000. కోటగిరి మండలం 08మంది లబ్ధిదారులకు రూ 3,64,000/. పోతంగల్ మండలం 14మందిలబ్ధిదారులకు రూ 4,85,500/. రుద్రూర్మండలం 07 మంది లబ్ధిదారులకు రూ 2,57,000/. వర్ని మండలం 16 మంది లబ్ధిదారులకు రూ 4,87,000/. చందూర్ మండలం 10 మంది లబ్ధిదారులకు రూ 3,35,500/. మోస్రా మండలం 06 మంది లబ్ధిదారులకు రూ1,90,500 మొత్తం నియోజక వర్గం లో107 మంది సీఎం ఆర్ ఎఫ్లబ్ధిదారులకు రూ 35,41,000 పంపిణీచేసినట్లు అయిన వివరించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,నాయకులు,లబ్ధిదారులు,పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ నందు రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో సోమవారం ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 101 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎంవో సుజాత మాట్లాడుతూ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బాన్సువాడ శాఖావారిని అభినందిస్తున్నట్లు చెప్పారు. రక్తదానం చేయడం వల్ల మరోకరి ప్రాణాన్ని కాపాడిన వారు అవుతారని ఆమె అన్నారు. బ్యాంకు మేనేజర్ సునీల్ అమ్ములు వార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్ వాన్ సూచనల మేరకు రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన యువకులను అభినందించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఫీల్డ్ ఆఫిసర్ శంకర్ గౌడ్, భాస్కర్ రావు, గోపి, బ్లడ్ బ్యాంక్ పిఆర్ఓ ఆనంద్, ల్యాబ్ టెక్నీషియన్లు రాఘవేందర్, ఎబినైజార్,సూర్యకాంత్, శ్రీనివాస్, యువకులు తదితరులు పాల్గొన్నారు

## గంజాయి రహిత సమాజ నిర్మాణమే అందరి లక్ష్యం కావాలి





### మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

యువత, ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల మహమ్మారికి దూరంగా ఉంటూ, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, గంజాయి రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మంచిర్యాల జిల్లా డెప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) ఏ భాస్కర్ పిలుపునిచ్చారు. యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాలలో భాగంగా సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన పలు కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, విద్యార్థి దశ జీవితానికి అత్యంత కీలకమైన పునాది అని, ఈ సమయంలో తెలియని ఆకర్షణలకు లోనై, గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పెడితే భవిష్యత్తు అంధకారమయమవుతుంది తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు కేవలం ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా, కుటుంబాన్ని, కలలను సైతం నాశనం చేస్తుందన్నారు. పోలీసులు మీకు శ్రేయోభిలాషులని, ఎన్డిపిఎస్ యాక్ట్ చాలా కఠినమైనది, ఒకసారి ఈ కేసులో చిక్కుకుంటే జీవితాంతం దాని పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుందని వివరించారు. యువత, విద్యార్థులు మరింత చైతన్యవంతులై, వారి స్నేహితులను సైతం ఈ వ్యసనం వైపు వెళ్లకుండా కాపాడాలిని హితవు పలికారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా, గంజాయి దుష్ప్రభావాలను కళ్ళకు కట్టినట్లు చూపే దృశ్యరూపక వీడియోలను ప్రదర్శించి, వారిలో బలమైన అవగాహన కల్పించారు.పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక చైతన్యంఅంతకుముందు, డీసీపీ ఏ భాస్కర్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ మోడల్ పాఠశాలల ఆవరణలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణతో పాటు, విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు పోలీస్ శాఖ అహర్నిశలు శ్రమిస్తోందని, ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతిరోజూ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజల చైతన్యం, సహకారంతోనే గంజాయిని పూర్తిగా నిర్మూలించగలమని, తద్వారా నేరరహిత సమాజాన్ని స్థాపించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మందమర్రి సిఐ కె శశిధర్ రెడ్డి, మండల తహశీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, కస్తూర్బా స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్ యశోదర, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ బి సునీత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సారా తస్నీమ్, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, అదనపు ఎస్ఐ నూనె శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


## అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కమిషనర్‌కు బిజెపి నాయకుల వినతి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణం లోని టీచర్స్ కాలనీలో ఒక వ్యక్తి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి భవనం నిర్మించడం జరిగింది. దీనిపైన చర్య తీసుకోవాలని కోరుచు సోమవారం నాడు బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బాన్సువాడ పట్టణంలో అక్రమంగా 10% ల్యాండ్లు కబ్జాలు చేసుకొని భవనాలు నిర్మించుకుంటున్నారని మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల కబ్జాదారులు విచ్చలవిడిగా కబ్జాలు చేస్తున్నారని వారి పైన శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరుచు వినతిపత్రం ఇవ్వడం జరిగింది లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్యావరణ జిల్లా కో కన్వీనర్ ప్రకాష్ పటేల్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి, బిజెపి బీర్కూరు మండల అధ్యక్షులు సాయికిరణ్ ,బిజెపి మండల అధ్యక్షులు హరి, బిజెపి ప్రధాన కార్యదర్శి చిరంజీవి ,బిజెపి పట్టణ కార్యదర్శి గజ్జల మహేష్ ,సాయి, బిజెపి నాయకులు చీకట్ల రాజు, యోగి, విశాల్, తదితరులు, పాల్గొన్నారు.



## బాన్సువాడలో ప్రైవేటు యాజమాన్యా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ

బాన్సువాడ మండలంలోని ప్రైవేట్ యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో యాజమాన్య కమిటీలతో సోమవారం నాడు బాన్సువాడ మండల విద్యాశాఖ కార్యాలయం నందు, మండల విద్యాశాఖాధికారి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది, ఈ సమా వేశంలో బాన్సువాడ మండల విద్యాశాఖాధికారి పి.నాగేశ్వర్రావు మాట్లాడుతూ ప్రైవేట్పా ఠశాలలకు క్రిందిసూచనలు చేయటంజరిగినది.1.పాఠశాల ప్రాంగణంలో పాఠ్య పుస్తకాలు,నోటు బుక్స్ యూనిఫామ్స్ అమ్మరాదు,2.అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు, నోటు బుక్స్, టై,బెల్ట్ అమ్మ రాదు,3. తరగతి వారీగా ఫీజుల పట్టికను పాఠశాల ఆవరణలో ప్రదర్శించవలెను,4పాఠశాల యాజమాన్యల వారు పాఠశాల గవర్నింగ్ బాడీ నిర్ణయించిన ఫీజులు మాత్రమే వసూలు చేయవలెను.5.పాఠశాల బస్సుల యొక్క ఫిటనెస్‌ని ప్రతి సంవత్సరం నిర్ధారించు కోవాలి,6. అర్హత గల ఉపాధ్యాయులనే పాఠశాల యందు నియమించుకొని, భోధన నిర్వ హించాలి అని సూచించారు.అన్నీ ప్రైవేట్ యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ మహోత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో బాన్సువాడ బిజెపి పార్టీ కార్యాలయంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి పార్టీ కార్యాలయంలో మొక్కలు నాటడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ..భారత దేశ ఐక్యత సమగ్రత కోసం తన ప్రాణాలను అర్పించిన నిజమైన దేశభక్తుడు.దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఒకే దేశంలో ఉండరాదని ఆర్టికల్ 370 వెంటనే రద్దు చేయాలనే ఉద్యమ క్రమంలో1953 జూన్ 23వ తేదీన బలిదానం కావడం జరిగింది.గొప్ప జాతీయవాద నాయకుడు, భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, ఆయన కలలు కన్న ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ను స్మరించుకోవాల్సిందిగా కోరుచున్నాము.. ఈ కార్యక్రమంలో.పర్యావరణ కోకన్వీనర్ ప్రకాష్ పటేల్ , ముఖ్య అతిథిగా విచ్చేశారు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, బాన్సువాడ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షులు పైడిమాల లక్ష్మీనారాయణ, జిల్లా సెక్రెటరీ పయ్యాల శంకర్ గౌడ్ , కిసాన్ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, రుద్రూర్ మండల అధ్యక్షులు హరి , బీర్కూర్ మండల అధ్యక్షులు సాయి కిరణ్, బాన్సువాడ పట్టణ మాజీ అధ్యక్షులు ప్రసాద్, బాన్సువాడ జనరల్ సెక్రెటరీ అందే చిరంజీవి, బాన్సువాడ పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, గుడుగుట్ల అనిల్ కుమార్ ,అలాగే బీర్పూర్ జనరల్ సెక్రెటరీ యోగేష్ , బిజెపి నాయకులు చీకట్ల రాజు, భాస్కర్ రెడ్డి ,విశాల్, డీజే సాయి,. తదితరులు, పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన గోమాస బింగమ్మ, గోమాస భాగ్యలక్ష్మి, గోమాస ధనలక్ష్మి, దుర్గం సౌందర్య తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎలాంటి షరతులు లేకుండా లబ్ధిదారులకు నిధులు మంజూరు చేయాలని, బడ్జెట్లో ఈ పథకం కొరకు నిధులు పెంచాలని, రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులందరికీ పథకం వర్తింపచేయాలని కోరారు. లక్షెట్టిపేట మండలం పాతకొమ్ముగూడెం గ్రామానికి చెందిన శంకరి సత్యం తనకు ఇంటి స్థలం ఉందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేసి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామం ఎస్.సి. కాలనీవాసులు తమ ప్రాంతంలో ఒక అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన చిత్తారి కిరణ్ కుమార్ హాజీపూర్ మండలం గుడిపేటలో గల కేంద్రీయ విద్యాలయం విద్యార్థుల సౌకర్యార్థం క్యాతనపల్లి వరకు నడుస్తున్న ఆర్టిసి బస్సును మందమర్రి వరకు నడిపించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన గంగవరపు శ్రీహరి తాను కోటపల్లి మండలంలోని లింగన్నపేట, రాజారాం గ్రామాలలో మహిళ భవనములను నిర్మించాలని, సంబంధిత బిల్లులు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన అంకం సాగర్ సివిల్ కాంట్రాక్టర్ అయిన తాను హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో స్లాబ్ కల్వర్టు పని పూర్తి చేశానని, బిల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రానికి చెందిన పిట్ట సుశీల ఒంటరి మహిళ అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం కమ్మరివాడకు చెందిన సుబ్రహ్మణ్యం తాను 3 సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్నాను అని, తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన దేవి లక్ష్మి నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు అందాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలి పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రులు పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రాక



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

ఎల్లారెడ్డి నియోజకవర్గము లోని ఎల్లారెడ్డి బస్టాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా మరియు బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మరియు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ విచ్చేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నేడు మధ్యాహ్నం 3 గంటలకు బస్ స్టాండ్ ప్రారంభ ఉత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు

## క్రీడలతో చదువులో ఏకాగ్రత పెంపొందుతుంది

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- క్రీడలతో విద్యార్థులలో చదువుపై ఏకాగ్రత పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఒలంపిక్ డే రన్-2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు నిర్వహించిన రన్ లో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హన్మంతరెడ్డి, మంచిర్యాల ఏసిపి ప్రకాష్, షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈడి దుర్గాప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని, క్రీడలతో చదువుపై ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు. ప్రతి రోజు కొంత సమయం వ్యాయామం, క్రీడలకు కేటాయించుకోవాలని, తద్వారా శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉంటారని తెలిపారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని, స్నేహభావం పెరుగుతుందని, గెలుపు-ఓటములను సమానంగా తీసుకొనే నిబద్ధత కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల టౌన్ సిఐ ప్రమోద్ రావు, సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీరామదూత ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాసామాగ్రి పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:- పట్టణంలో శ్రీరామదూత సేవాదళ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పంచముఖ ఆలయ అర్చకులు డింగరి కృష్ణచైతన్య ఆచార్యులు చేతుల మీదుగా నిరుపేద విద్యార్థికి విద్యాసామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య ఆచార్యులు మాట్లాడుతూ, శ్రీరామదూత సేవాదళ్ ట్రస్ట్ ప్రారంభం కార్యక్రమంలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. నాంపల్లి వేణుగోపాల చారి నేతృత్వములో ట్రస్టు తన చేతుల మీదుగా నేడు ప్రారంభించడం సంతోషంగా ఉందని,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో జరపాలని కోరుకుంటూ, ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి హాఫీజ్ ఉర్ రెహమాన్,జమాల్పురి నర్సోజి,చిప్పకుర్తి శశిధర్,నిజాం,చోటు లు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేతపై చర్యలు తీసుకోవాలి

**పట్టణ ఎస్ఐ కి జర్నలిస్టుల ఫిర్యాదు**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలో జర్నలిస్టులపై సోషల్ మీడియాలో అనుచిత వాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత పైడిమల్ల నర్సింగ్ పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణంలోని జర్నలిస్టులందరూ ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్లో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పైడిమల్ల నర్సింగ్ మన సమాజం సోషల్ మీడియా వాట్సప్ గ్రూప్ వేదికగా జర్నలిస్టులను కించపరుస్తూ, అనుచిత వ్యాఖ్యలు చేయాగ, ఈ వ్యాఖ్యలను పట్టణ, మండల జర్నలిస్టులందరూ వ్యతిరేకిస్తూ, ముక్తకంఠంతో ఖండించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన నర్సింగ్ పై చర్యలు తీసుకోవాలని వర్కింగ్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై పట్టణ ఎస్ఐ సానుకూలంగా స్పందిస్తూ, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ, జర్నలిస్టులను కించపరుచి నర్సింగ్ జర్నలిస్టులందరికీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ గా పేరుగాంచిన పత్రిక రంగా విలేకరులపై అనుచిత వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ నాయకుడు చేయడంపై జర్నలిస్టుల ఆత్మగౌరవం దెబ్బతినిందన్నారు. రాజకీయ పార్టీ నాయకుడిగా ఇష్టారాజ్యంగా విలేకరులను దుయ్యబట్టడం సరికాదని తెలిపారు. ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని బహిరంగంగా విలేకరుల క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ లపై అంకిత వ్యాఖ్యలు చేసిన సదరు రాజకీయ నాయకుడి పై కాంగ్రెస్ పార్టీ సైతం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ వార్తలను, సమావేశాలను బహిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణం, మండలంలోని పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన

**కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి పర్యటన**

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని ప్రారంభోత్సవ కార్యక్రమా లు రామేశ్వర్ పల్లి, తిప్పాపూర్, మోటార్ పల్లి, మల్లు పల్లి,బాగిర్తి పల్లి, ఈ సన్న పల్లి, పెద్ద మల్లారెడ్డి, కంచర్ల గ్రామాలలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. బిజెపి నాయకులు, కార్యకర్త లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భారతీయ జనతా పార్టీ బిక్క నూర్ మండల శాఖ తెలిపారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**జిల్లా షీ టీమ్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ నరేష్**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని జిల్లా షీ టీం ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ నరేష్ పిలుపునిచ్చారు. జిల్లా షి టీమ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలోని ముల్కల్ల సోషల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాల (బాలుర)నందు విద్యార్థులకు డ్రగ్స్, షి టీమ్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నరేష్ మాట్లాడుతూ, డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు,జిల్లాలో ఉన్న షీ టీమ్ దాని ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి, ఈవ్ టీజింగ్, టి సేఫ్ అప్లికేషన్, తదితర అంశాల గురించి, ఫోకో యాక్ట్, సోషల్ మీడియా, దాని పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 నకు ఫిర్యాదు చేయాలని, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లా షీ టీమ్ ఎస్ఐ హైమ, కానిస్టేబుల్స్ శ్రవణ్, జ్యోతి, శ్రీలత, పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్,వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ: మాదక ద్రవ్యల వాడకము వలన కలిగే దుష్పరిణామాలు నిరోధం గురించి మండల స్థాయిలో సోమవారం నాడు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. దీనికి బాన్స్వాడ మండలం లోని అన్ని యాజమాన్య పాఠశాల ల నుండి 60 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. వీరిలో గెలుపొందిన విద్యార్థుల కి రేపు అనగా 24.06.2025 రోజున ఎంపీడీవో ఆఫీస్ లో ఉదయం 11 గంటలకు డివిజన్ స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ డివిజన్ లెవెల్ లో గెలుపొందిన విద్యార్థులకి జిల్లా స్థాయిలో 26.06.2025 రోజున యాంటీ డ్రగ్స్ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో బహుమతి ప్రధానము ఉంటుంది.

## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

**అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటవెంట పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 217 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీ.డీ.రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల పాల్గొన్నారు.

# ధర్మపురి హిల్స్ కాలనీని సందర్శించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్రంలోని ధర్మపురి హిల్స్ కాలనీని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సోమవారం సందర్శించారు. గతంలో అసైన్మెంట్ భూములను పంపిణీ చేసిన లబ్ధిదారుల జాబితాను పరిశీలించారు. ప్రభుత్వం అందించిన నివేశన స్థలాలలో లబ్ధిదారులే నివాసం ఉంటున్నారా అని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. లబ్ధిదారులుగా కొనసాగుతున్న వారి పట్టా సర్టిఫికెట్లను తెప్పించుకుని, అవి అధికారికంగా జారీ చేసినవేనా లేక నకిలీవా అని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ధర్మపురి హిల్స్ కాలనీలో ఎన్ని కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్ళ కోసం దరఖాస్తులు చేసుకున్నాయి, ఎంత మందికి ఇప్పటివరకు ఇళ్ళ మంజూరీలు లభించాయని వార్డు ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేకుల షెడ్లు, తాత్కాలిక గృహాలలో నివాసాలు ఉంటున్న వారిలో అర్హత కలిగిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే ఆమోదం తెలుపబడిన 26 మంది లబ్ధిదారులు వెంటనే ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించేలా చూడాలన్నారు. అటవీ హద్దుల సమస్య కారణంగా కొంతమంది నిర్మాణాలను చేపట్టలేకపోతున్నారని మాజీ కార్పొరేటర్ హారూన్ కలెక్టర్ దృష్టికి తేగా, అటవీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇళ్ళ నిర్మాణాల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తెస్తే, వాటిని పరిష్కరిస్తామని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని, ప్రభుత్వం తరపు నుంచి అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.



కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ సౌత్ తహసిల్దార్ బాలరాజు, నార్త్ తహసిల్దార్ విజయ్ కాంత్ రావు తదితరులు ఉన్నారు.




since: 2007

# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దిన పత్రిక

www.timesofvartha.com

జనరల్ న్యూస్

GENERAL NEWS

మంగళవారం, 24-06-2025




## వికసిత్ భారత్ లక్ష్యంగా బిజెపి పని చేస్తుంది

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వికసిత్ భారత్ లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 11 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అధ్యక్షతన నగరంలో సందీప్ గార్డెన్ లో నిర్వహించిన ఇందూర్ అర్బన్ నియోజకవర్గ కార్యశాలకు ఎమ్మెల్యే దండుపాల్ సూర్యనారాయణ గుప్తా, బాణాల లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చిట్టాచివరి పేదోనికి చేరాలన్న శ్యామ ప్రకాష్ ముఖర్జీ, దీన్ దయాల్, వంటి మహనీయుల ఆశయాలకు, ఆకాంక్షాలకు అనుగుణంగా వికసిత్ భారత్ లక్ష్యంగా బిజెపి పార్టీ మోదీ నాయకత్వంలో పనిచేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ గత కుటుంబ పాలన మొత్తం అవినీతి లక్షల కోట్ల కుంబకోణలతో గడిసిందన్నారు. బిజెపి 11 ఏళ్ల మోదీ పాలనలో ఒక్క రూపాయి కుంభకోణం లేకుండా దేశానికి సూపరిపాలన అందించడం జరుగుతుందన్నారు. గరీబ్ కళ్యాణ్ యోజన కింద దేశ్యావ్యాప్తంగా 81 కోట్ల మందికి ఉచిత ఆహార ధన్యం అందిస్తూ తెలంగాణాలో ఇచ్చే సన్న బియ్యంలో అధిక వాటా కేంద్రానిదే అయితే కాంగ్రెస్ మేము ఇస్తున్నాం అని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అవస్ యోజన కింద కేంద్రం ప్రతి పేదోని సొంతింటి కల సకారానికి ఆర్థిక సహాయం అందిస్తుంటే కాంగ్రెస్ ఇందిరమ్మ ఇండ్లు అంటు మోసానికి తెర లేపుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళాలకు పెద్ద పిటా వేసిందన్నారు ఉజ్వలా యోజన ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్, స్వచ్ భారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, ఉచిత మంచినీటి సరఫరా, రాజకీయంగా మహిళలు రాణించాలని మహిళా రిజర్వేషన్ బిల్ తీసుకురావడం చారిత్రత్మక విజయం అన్నారు. 11సంవత్సరాలలో 54,917 కిలోమీటర్లు జాతీయ రహదారుల నెట్వర్క్ ను జోడించడం జరిగిందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 400 వందే భారత్ ట్రైన్లు తయారీ చేయడం జరుగుతుందని ప్రస్తుతం 136 ట్రైన్లు సేవలు అందిస్తున్నాయన్నారు. 6,862 విద్యుత్ బస్సులు పర్యావరణ పరిరక్షణగా ప్రజలకు సేవలందిస్తున్నాయన్నారు. 23 నాగరాలలో మెట్రో సేవలతో పాటు అమృత్ - 2.0 కింద 6,933 పట్టణభివృద్ధి ప్రాజెక్టులు పూర్తి చేయడం జరిగిందన్నారు.దేశ భద్రతలో భాగంగా బిజెపి అధికారంలో వచ్చిన తరువాత 370 ఆర్టికల్ రద్దు, ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ కావేరి ద్వారా కల్లోలిత సూడన్ నుంచి 3 వేల మందికి పైగా భారతీయులను స్వదేశానికి తీసుకురావడం, 23 వేల మంది భారతీయులను ఉక్రెయిన్ నుంచి స్వదేశానికి తరలించడం జరిగిందన్నారు. పదకొండేళ్ల బిజెపి పాలనలో తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు, సాధించిన విప్లవత్మక విజలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఏ వో కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఏ వో కు వినతి పత్రం అందజేశారు.జిల్లా కేంద్రంలో కార్పొరేట్ ప్రభుత్వ అనుమతులను తుంగలో తొక్కి జీవో నెంబర్ 1,10,92,42 లను ఉల్లంఘించి ఇష్టానుసారంగా ఫీజులు పెంచి, పెంచిన ఫీజులను నోటీసు బోర్డులో పెట్టకుండా నియమ నిబంధనలు ఉల్లంఘించి నడుస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుషాల్, నవిన్, సంజయ్, టోకు, సంతోష్, రమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ దురంహకారి, కుసంస్కారి

### కేసీఆర్, కేటీఆర్, కవితలపై అవాకులు చెవాకులా..?

### అరవింద్ గుజరాత్ గులామ్ లా మాట్లాడుతుండు

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ బీజేపీ ఎంపీ అరవింద్ ఒక దురంహకారి, కుసంస్కారి అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితలకు కాళేశ్వరం అవినీతి, లిక్కర్, ఫోన్ ట్యాపింగ్ వంటివి అంటగడుతూ వీళ్లందర్నీ గప్పా గప్పా గుద్ది రప్పా రప్పా జైల్లో వెయ్యాలని అరవింద్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. కేసీఆర్, కేటీఆర్, కవితలపై అవాకులు చెవాకులా అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. అవినీతి బురదగుంట ఫ్యామిలీలో పుట్టిన అరవింద్ కు నీతి నియమం లేదని ఆయన ధ్వజ మెత్తుతూ కేసీఆర్ ఫ్యామిలీని తిట్టి పెద్ద నాయకుడివి ఐపోవాలనుకుంటున్నావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ తెచ్చినందుకు కేసీఆర్ ను జైల్లో పెడతారా..?తెచ్చిన తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపినందుకు లోపలేస్తారా అని ఆయన దుయ్యబట్టారు. కేసీఆర్, కేటీఆర్, కవితల కాలిగోటికి కూడా అరవింద్ సరి పోడన్నారు. బీజేపీనే తెలంగాణ నుంచి తరిమి కొడతరని ఆయన స్పష్టం చేశారు. అరవింద్ గుజరాత్ గులామ్ లా మాట్లాడుతుండని, ఇప్పటికైనా తెలంగాణ సోయి తెచ్చుకో అని ఆయన హితవు పలికారు.కేసీఆర్ తెలంగాణ సూర్యుడని, ఆయనతో పెట్టుకుంటే అరవింద్ వాడిమసికాక తప్పదని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

## పట్టణ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా బండి సదానంద యాదవ్





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ ఆటో యూనియన్ కు గౌరవ అధ్యక్షులుగా అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షుడు బండి సదానంద యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని ఇందు గార్డెన్లో ను పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షుడు మొయ్య రాంబాబు ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు సదానందం యాదవ్ కు నియామక పత్రాన్ని అందజేసి, ఆయనను శాలువా, పూలమాల లతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ గౌరవాధ్యక్షుడు బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులుగా ఎంపిక చేసుకున్నందుకు యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పట్టణంలో యూనియన్ కు సొంత భవనాన్ని నిర్మించుకునేందుకు చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర గనుల, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తో మాట్లాడి, అనుమతి తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆటో కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ మంత్రితో చర్చించి, పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు మొయ్య రాంబాబు మాట్లాడుతూ, ఆటో కార్మికులు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్నారని, వారంతా సంఘటితంగా ఒకచోట కలిసి సమస్యలను చర్చించుకునేందుకు సొంత కార్యాలయ భవనానికి స్థలంతో పాటు నిధులను తీసుకువచ్చేందుకు గౌరవ అధ్యక్షులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు రాగిడి రాంరెడ్డి, బత్తిని రాజేష్, మధుకర్, నరహరి, దుర్గయ్య, పెద్ద రాజన్న, కోట రాజన్న లు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో కాంగ్రెస్ హామీల అమలుకు అఖిల భారత ఐక్య రైతు సంఘం వినతి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19నెలలు గడుస్తున్నప్పటికీ,ఎన్నికల్లో ఇచ్చిన పలు కీలక హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడంపై అఖిల భారత ఐక్య రైతు సంఘం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.ఈ మేరకు ఎడపల్లి తహసీల్దార్ కు సోమవారం వినతిపత్రం సమర్పించింది.వృద్ధాప్య పింఛనును నెలకు రూ 2,000 నుండి రూ.4,000కు పెంచుతామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని,వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.12,000 ఆర్థిక సహాయం ఇప్పటివరకు అందించకపోవడంపై అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆందోళన వ్యక్తం చేసింది.ఈ హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేసింది.యాసంగి వరి పంటకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించినప్పటికీ, వడ్లు కోసి రెండు నెలలు అవుతున్నా బోనస్ అందకపోవడం సిగ్గుచేటని అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే బోనస్ విడుదల చేయాలని కోరారు. లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల కింద రూ.5 లక్షలు మంజూరు చేయాలని, అలాగే ఖాళీ స్థలాలు ఉన్నవారందరికీ ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు పుట్టి నాగన్న,జిల్లా ఉపాధ్యక్షులు పార్వతి రాజేశ్వర్, జిల్లా సహా కార్యదర్శి షేక్ నసీర్ లతో పాటు ఎడపల్లి మండల నాయకులు కాశరవి, శ్రీపతి మల్లేష్, సుదర్శన్, హనుమాన్లు, వైద్యనాథ్, సిద్ధ పోశెట్టి, కొండ్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు హెచ్చరించారు.

## నగరంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సుదీర్ఘ సమీక్ష

### ఒక్కో డివిజన్ వారీగా వివరాలు ఆరా తీసిన కలెక్టర్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రమైన నిజామాబాద్ నగరంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సుదీర్ఘ సమీక్ష జరిపారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం మున్సిపల్ అధికారులతో సమావేశమై ఒక్కో డివిజన్ వారీగా వార్డు ఆఫీసర్లకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎంత మందిని అర్హులుగా గుర్తించారు, ఎన్ని కుటుంబాలకు మంజూరీ పత్రాలు ఇచ్చారు, ఎంత మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారు, ప్రస్తుతం అవి ఏ దశలో ఉన్నాయి తదితర వివరాలను డివిజన్ వారీగా ఆరా తీశారు. ఏ కారణాల వల్ల రిజెక్షన్ జాబితాలో చేర్చారు అని ప్రశ్నించారు. చిన్నచిన్న కారణాలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు చొరవ చూపుతూ ఇందిరమ్మ ఇళ్ల లక్ష్య సాధనకు కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. అర్హత కలిగి ఇంటి నిర్మాణానికి ముందుకు వచ్చే ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరయ్యేలా చూడాల్సిన బాధ్యత వార్డు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో నిజామాబాద్ కార్పొరేషన్ ను ముందంజలో నిలుపుదామని అన్నారు. వారం రోజుల అనంతరం తాను మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, ఒక్కో డివిజన్ వారీగా సాధించిన ప్రగతి వివరాలతో నివేదిక అందించాలని సూచించారు. జిల్లా అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిస్తామని, నివేదికలో పొందుపర్చిన వివరాలు తప్పుగా ఉన్నాయని వెల్లడైతే సంబంధిత వార్డు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని వాస్తవ నివేదికలు అందించాలని సూచించారు. ఇంటి స్థలం ఉండి, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చొరవ చూపాలని హితవు పలికారు. మంజూరీలు తెలుపబడిన వారు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా పర్యవేక్షణ జరపాలని, ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్ రావు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలి

### సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, అతిసారం, విషజ్వరాలు వంటి వ్యాధులు సోకకుండా విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని డివిజన్లలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, రక్షిత మంచినీటి సరఫరా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. వ్యాధుల వ్యాప్తికి కారణమయ్యే ఈగలు, దోమలు, బొద్దింకలు, పురుగుల నివారణ కోసం అందుబాటులో ఉన్న అన్ని ఆధునిక పద్దతులను అవలంభించాలని అన్నారు. నివాస ప్రాంతం వారీగా శానిటేషన్ పనులను అనునిత్యం పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. మంచినీటి పైప్ లైన్ లకు ఎక్కడైనా లీకేజీలు ఏర్పడితే వెంటనే వాటికి మరమ్మతులు చేయించాలని, ప్రతి ట్యాంకును శుభ్రం చేయిస్తూ క్లోరినేషన్ జరిగేలా చూడాలన్నారు. ఎక్కడ కూడా మురుగు నీరు, వర్షపు జలాలు నిలువ ఉండకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, దోమల వ్యాప్తిని నిరోధించేందుకు ఫాగింగ్, ఆయిల్ బాల్స్ తదితర చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా సంబంధిత శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పాలనాధికారిని కలిసిన ట్రైనీ కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



నిజామాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ గా విచ్చేసిన 2024 బ్యాచ్ ఐ.ఏ.ఎస్ అధికారిణి కరోలిన్ చింగ్తియాన్ మావీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా పాలనాధికారి టి. వినయ్ కృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. గత ఏప్రిల్ నెలలోనే ట్రైనీ కలెక్టర్ గా నిజామాబాద్ జిల్లాకు కేటాయించబడిన కరోలిన్ చింగ్తియాన్ మావీ నెలన్నర పాటు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం జిల్లాకు తిరిగి వచ్చిన సందర్భంగా ఇటీవలే నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసారు.

## వట్టికూటిచిత్రపటానికి నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన అనంత సాగర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వట్టికూటి జగదీష్ దశాదిన కార్యక్రమానికి హాజరైన చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ సేవాదల్ అధ్యక్షుడు పర్చ గాని సతీష్ యూత్ నాయకులు మోచర్ల చంద్ర శేఖర్ రావు పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఘన నివాళు లర్పించారు.

## ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యునిగా సూరం ఉపేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



టిపిటిఎఫ్ అధికార మాస పత్రిక ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యునిగా సూరం ఉపేందర్ రెడ్డి ఎంపిక కావడం పట్ల టిపిటిఎఫ్ తొర్రూరు మండల శాఖ అధ్యక్షులు కొండం జనార్ధన్,ప్రధాన కార్యదర్శి కొలుపుల శ్రీనివాస్ లు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి ఏపీటీఎఫ్ నుంచి నేటి టిపిటిఎఫ్ లో వివిధ హోదాల్లో పనిచేసి మహబూబాబాద్ జిల్లా తొలి ప్రధాన కార్యదర్శిగా సంఘ విస్తృతికి కృషి చేసి టిపిటిఎఫ్ భవన్ తొర్రూరు మరియు టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా కార్యాలయంల నిర్మాణంలో క్రియాశీల పాత్ర పోషించారని కొనియాడారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
24-06-2025
6

# ఆదర్శంగా నిలుస్తున్న ఫిజికల్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్

## తన ఇద్దరు పిల్లల చదువు ప్రభుత్వ పాఠశాలలోనే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




ప్రస్తుత ఆధునిక పోకడల దృష్ట్యా అత్యధికంగా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తున్న నేటి రోజుల్లో ఓ ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుడు తన పిల్లలను ఇద్దరినీ ఎల్కేజీ నుంచి ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తున్న విషయం అందరికి ఆదర్శనీయంగా మారింది. నిజామాబాద్ జిల్లా లోని జక్రాన్ పల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్ ప్రస్తుతం అదే గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అయితే స్వయంగా తాను జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారునిగా ప్రసిద్ధుడు. చదువులోనూ, క్రీడల్లోనూ రాణించడమే కాకుండా 2008 సంవత్సరంలో డిఎస్సీ ద్వారా వ్యాయామ ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సాధించాడు. తన ప్రభుత్వ ఉద్యోగం 2009లో తొలుత నల్లవెల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా చేరాడు. అక్కడి నుంచి 2015 సంవత్సరం జూలైలో తన సొంత గ్రామమైన పడకల్ జిల్లా పరిషత్ హై స్కూల్ కు బదిలీపై వచ్చాడు. తదనంతరం ఇటీవల 2024 సంవత్సరంలో ప్రస్తుత ప్రభుత్వం వ్యాయామ ఉపాధ్యాయులను అప్గ్రేడేషన్ చేస్తూ ఫిజికల్ డైరెక్టర్లుగా పదోన్నతులు కల్పించింది. ఇందులో అదృష్టవశాత్తు గడ్డం శ్రీనివాస్ కు పదోన్నతి తో పాటు తిరిగి అదే పాఠశాలలో కొనసాగే అవకాశం దక్కింది. తాను ఇప్పటివరకు సుమారు 18 సార్లు జాతీయ స్థాయిలో వాలీబాల్ క్రీడాంశంలో ప్రాతినిధ్యం వహించిన నిష్ణాతుడు. పాఠశాల స్థాయిలోనే నాలుగుసార్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో ప్రాతినిధ్యం వహించాడు. ఇక అసోసియేషన్ తరపున మరో అయిదు సార్లు ప్రాతినిధ్యం వహించిన ఘనత ఆయనది. వివిధ గవర్నమెంట్లలోను ఆయన పలుమార్లు ప్రాతినిధ్యం వహించారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఆయన విధులు నిర్వర్తిస్తున్న పడకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోనే ఆయన సతీమణి మధుమిత అక్కడున్న ప్రాథమిక పాఠశాలలో విద్యా వాలంటీర్ గా పనిచేస్తున్నారు. ఆ గ్రామానికి చెందిన గ్రామ అభివృద్ధి కమిటీ విద్యారంగాభివృద్ధి తోపాటు క్రీడలకు ఎంతో సహకారాన్ని అందిస్తూ ప్రోత్సహిస్తున్న పరిస్థితులు ఉన్నాయి. అయితే ప్రాథమిక పాఠశాలలో వీరి చిన్న కుమారుడు జతిన్ రాజ్ 5వ తరగతి చదువుతున్నాడు. పెద్ద కుమారుడు శాశ్వత్ రాజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పడకల్ లో 6వ తరగతి చదువుతున్నాడు. వీరి ఇరువురు ఎల్కేజీ నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదవడం విశేషం. ప్రస్తుతం ఫిజికల్ డైరెక్టర్గా పనిచేస్తున్న శ్రీనివాస్ తాను సైతం ఇదే పాఠశాలలో ప్రాథమిక చదువుల నుంచి ఉన్నత పాఠశాల చదువుల వరకు ఇదే పాఠశాలలో చదువుకోవడంతో వారి పిల్లలను సైతం ఇందులోనే చదివించాలని దృఢ సంకల్పంతో ఆ నేపథ్యాన్ని కొనసాగిస్తున్నాడు. ముఖ్యంగా గ్రామాభివృద్ధి కమిటీ సహాయ సహకారాలతో ఇప్పటివరకు అక్కడున్న ఉపాధ్యాయులు ఎంతో అనుభవాగ్నులైన వారు మాత్రమే కాకుండా ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యా బోధన విధానం ఇక్కడ ఉందని గ్రహించినట్లు శ్రీనివాస్ వెల్లడించారు. అంతేకాకుండా ఎస్ఎస్సి ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించడం, ఈ పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఘనత ఉందని ఆయన తన వ్యక్తిగత అనుభవాన్ని వ్యక్తపరిచారు. దీంతో ప్రతి సంవత్సరం ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఈ విద్యా సంవత్సరానికి సైతం తమ పిల్లలను ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో చేర్పించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గడ్డం సురేందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, పాఠశాల సిబ్బంది, వి డి సి సభ్యులు పాల్గొన్నారు.

# టి యు సి ఐ రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవం

## అధ్యక్ష, కార్యదర్శులుగా కే. సూర్యం, ఎస్. ఎల్. పద్మ ఎన్నిక




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి ఎన్.ఆర్. భవన్ లో విలేకర్ల సమావేశం జరిగింది నూతన కమిటీని టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షులు వన మాల కృష్ణ పరిచయం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా కే. సూర్యం,ఎస్.ఎల్ పద్మ మాట్లాడుతూ టీయూసీఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు నిజామాబాదులో జూన్ 21,22 తేదీలలో విజయవంతమయ్యాయన్నారు. మహాసభల జయప్రదం కోసం కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు, ముఖ్యంగా వివిధ రంగాల కార్మికులకు రాష్ట్ర కమిటీగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. టీయూసీఐ రాష్ట్ర కమిటీ ఇదే రాష్ట్ర అధ్యక్షునిగా కే. సూర్యం, రాష్ట్రం కార్యదర్శిగా ఎస్.ఎల్.పద్మ. ఉపాధ్యక్షులుగా ఎం.నరేందర్, ఎం. హన్మేష్, జీ. రామయ్య, కే. రాజన్న, సీ.వెంకటేష్, సహాయ కార్యదర్శిగా ఎం.వెంకన్న, ముత్తన్న, వి. ప్రవీణ్, అరుణ్ కుమార్, యాకుబ్ షావలి, కోశాధికారిగా కిరణ్ లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా 26 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం దేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఎదుర్కొంటున్న సమస్యల పైన తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు.

# "ఉచిత వైద్య శిబిరం"



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / సిరికొండ

సిరికొండ గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ లో విష్ ఫర్టిలిటీ డాక్టర్ కిరణ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరం, సంతానం లేని వారికి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 70 మంది మహిళలు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు . వైద్య శిబిరానికి హాజరైన అందరికీ డాక్టర్ కిరణ్ వైద్య సలహాలు అందించి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేసినారు. విష్ ఫర్టిలిటీ హాస్పిటల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మన తెలంగాణలోని డాక్టర్ కిరణ డిగ్రీ పూర్తి చేసిన వారిలో రెండవ వారన్నారు. మొత్తం తెలంగాణలోని పైన పేర్కొన్న ఎంబిబిఎస్ డిగ్రీ చదివిన వారు ముగ్గురు మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి నిజామాబాద్ నగరంలో తమ సేవలను అందిస్తూ ఇప్పటివరకు 2500 నుంచి 3000 స్త్రీలకు మాతృత్వ సౌభాగ్యాన్ని కలిగించిన డాక్టర్ కిరణ నిజామాబాదులో ఉండడం మన నిజామాబాద్ జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టం అని సంతోషం వ్యక్తం చేశారు.

# గిరిజన గ్రామాలలో మౌళిక వసతుల కల్పన

## జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జన్మన్, ప్రధానమంత్రి జన జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్, ప్రధానమంత్రి ధర్తీ అభ జనభాగీదరి అభియాన్ కార్యక్రమాలతో గిరిజన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొదటి విడతగా 500 మంది గల గ్రామాలను 50 శాతం గిరిజన జనాభా గల 7 మండలాలలోని 11 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని, ఈ గ్రామాలలో మౌళిక వసతుల కల్పన, విద్య, వైద్య, రవాణా, రోడ్ల నిర్మాణం, సంక్షేమ, ప్రభుత్వ పథకాల కల్పన ద్వారా రాబోవు 7 సంవత్సరాలలో గిరిజన గ్రామాల స్వరూపం మార్చడమే ముఖ్య ఉద్దేశ్యంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 2వ విడతలో మిగతా గిరిజన గ్రామాలను ఎంపిక చేసి అభివృద్ధి పథంలో పయనించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సోమవారం రోజున హాజీపూర్ మండలం నగరం గ్రామంలో ఆధార్ జనరేటె, ఆయుష్మాన్ భారత్ నమోదు, జన్ ధన్ ఖాతాలు, ఎల్పిజి కనెక్షన్, రేషన్ కార్డులు, కమ్యూనిటీ సర్టిఫికెట్, ఉపాధిహామీ పథకం క్రింద నమోదు, శ్రమ్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమాలపై గిరిజన నాయకుల సమక్షంలో గిరిజన ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్యాల సుదర్శన్ అన్నారు .మంగళవారం మండల కేంద్రంలో ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు అనంతరం లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని గుర్తు చేశారు. వెంటనే లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వం నిరుపేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, ఎక్స్ ఎంపీపీ బాల్యాల రేఖ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి,మోహన్ రెడ్డి,సొసైటీ అధ్యక్షులు భూమయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధిరాములు, మాజి సర్పంచ్ నరసింహారెడ్డి, మద్దూరి రవి, తధితరులు ఉన్నారు.



# టైక్వాండోలో జాతీయ అంతర్జాతీయ స్థాయి మెడల్స్ సాధించాలి

## ప్రెసిడెన్సి స్కూల్ ప్రిన్సిపల్ పవన్ కుమార్

## ఓపెన్ నేషన్స్ టైక్వాండో ఛాంపియన్షిప్ కు జిల్లా క్రీడాకారులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




టైక్వాండోలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించి అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి మెడల్స్ సాధించాలని ప్రెసిడెన్సి స్కూల్ ప్రిన్సిపల్ పవన్ కుమార్ అన్నారు. నిజామాబాద్ జిల్లా అమేచూర్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓపెన్ నేషనల్ టైక్వాండో క్రీడాకారుల జాబితా వెల్లడి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా ఓపెన్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా అమెచ్యూర్ టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే.మనోజ్ కుమార్ తెలిపారు. ఎంపికైన జిల్లా బృందం ఈ నెల 25 నుంచి 27 వరకు హైదరాబాద్లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరగనున్న ఓపెన్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్ లో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారఅన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రెసిడెన్సీ హై స్కూల్ ప్రిన్సిపల్ పవన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొనడం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించి తెలంగాణకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. టైక్వాండో లాంటి క్రీడను ఎంచుకున్న విద్యార్థిని విద్యా ర్థులు మానసి కంగాను శారీరకంగాను దృఢంగా ఉంటారని తెలిపారు. చదువుల్లో కూడా వాళ్ళు ముందుకు వెళ్తారని ఉంటారని, వీరిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, కోచ్ మనోజ్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# నవీపేట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

## విద్యార్థిని దుర్మరణం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / నవీపేట్

నవీపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపాన సోమవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బినోల గ్రామానికి చెందిన బైండ్ల తేజస్విని (17) అనే విద్యార్థిని దుర్మరణం పాలైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బినోల గ్రామానికి చెందిన బైండ్ల గంగాధర్ తన కుమార్తె తేజస్వినిని తన బైక్పై నిజామాబాద్లోని ఆమె హాస్టల్కు తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. నవీపేట్ బస్టాండ్ సమీపానికి చేరుకోగానే, వెనుక నుండి వేగంగా, అజాగ్రత్తగా వచ్చిన ఒక లారీ బైక్ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ వెనుక కూర్చున్న తేజస్విని రోడ్డుపై పడటంతో,ఆమె తలపై నుండి లారీ చక్రం వెళ్ళింది. దీంతో తల పగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతురాలు తేజస్విని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో బినోల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# జేసీఐ ఇందూర్‌కు అవార్డుల పంట

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఇందూరుకు అవార్డుల పంట పండింది. హైదరాబాద్ ఒక ప్రైవేట్ హోటల్ లో జరిగిన "ట్రినిటీ మిడ్ కాన్ఫరెన్స్" 2025 లో జేసీఐ ఇండియా జోన్ 12 రీజియన్ - బీ ఉపాధ్యక్షుడు దిలీప్ మల్లా వివిధ కృటగిరీల్లో ఉత్తమ, అత్యుత్తమ అవార్డులు జేసీఐ ఇందూర్ కు అందచేశారు. 2025 జెసిఐ రైస్ అప్ అవార్డ్, నేషనల్ ఫ్లాగ్షిప్ అవార్డ్, ఉత్తమ రిపోర్టింగ్, ఉత్తమ అధ్యక్షురాలుగా గౌతమి, ఉత్తమ కార్యదర్శి జైపాల్, ఉత్తమ మహిళా సభ్యురాలుగా తేజస్వి, నూతన సభ్యుడు యశ్వంత్ తో పాటు వివిధ కార్యక్రమాలకు గాను అవార్డ్స్ లభించాయి. ఉత్తమ జోన్ అధికారిగా నయన్ కు జోన్ 12, రీజియన్ - ఏ ఉపాధ్యక్షుడు సంకీత్ జైన్ స్పెషల్ అవార్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ - సి ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, ఇందూర్ సభ్యులు నిపున్, చేకృత్, మధు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందులో భాగంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల, ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామన్నారు. వివిధ సమస్యలకు సంబందించిన 5 ఫిర్యాదు లను స్వీకరించారు.

# మిస్సింగ్ కేసు నమోదు..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ పి ఎస్ లో మిస్సింగ్ కేసు నమోదు అయ్యిందని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు. పూర్తివివరాలు ఇలాఉన్నాయి. మాక్లూర్ మండలం ధర్మోర గ్రామానికి చెందిన ఈర్నాల లక్ష్మి,వయస్సు 11 సంవత్సరాలు. ఈ బాలిక గత మూడు నెలలుగా అనగా 15.04 2025 నుండి బయటకువెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదని,ఈమె తల్లి గత నాలుగు సంవత్సరాల క్రితం మరణించిందన తెలిపారు. ఈ బాలిక అప్పుడప్పుడు బిక్షాటనకు వెళ్లి,నాలు ఐదు రోజులు బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వచ్చేదని, రోజు వెళ్లినట్లే వెళ్లి ఇంతవరకు తిరిగిరాలేదని బందుల ఇండ్లలో, ఎక్కడవెతికిన ఆచూకీ లభించలేదని,దీనితో 23.06 2025 న మాక్లూర్ పోలీస్ స్టేషలో, అదృశ్యమైన ఈర్నాల లక్ష్మి తండ్రి ఈర్నాల సాయిలు పిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించానని ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
24-06-2025



# జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

## సిపిఎం కార్యదర్శి ఎ. రమేష్ బాబు పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాల అయిన సందర్భంగా నాటి పరిస్థితి- నేటి పరిస్థితి పై జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో 1970 జూన్ 25న అప్పటి ప్రధానమంత్రి గాంధీ ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్య హక్కులను ఎం చేసి తన ఆధిపత్యాన్ని చాటుకోవాలని ప్రయత్నించారన్నారు. నాటి ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య గంగా రించబడ్డాయో నేటి భారత ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి అప్రకటితంగా ఎమర్జెన్సీ విధానాలను కొనసాగిస్తూ హిందుత్వ వాదాన్ని వ్యతిరేకించే వారిని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీని విమర్శించిన వారిని జాతి ద్రోహులుగా సంఘవి ద్రోశక్తులుగా చిత్రీకరిస్తూ స్వామ్యాన్ని ఖూనీ చేసే పద్ధతుల్లో హిందుత్వ విధానాలను ఆమోదించిన వారే రాజ్యాంగాన్ని ఆమోదించినట్లుగా చూస్తున్నారన్నారు. ఇది లౌకికవాదానికి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టి లాంటిదని, ఈ విధానాలను, ప్రజాస్వామిక వాదులు, ప్రజలు ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. అందుకొరకు ఎమర్జెన్సీ నాటి పరిస్థితులను వివరిస్తూ ఈనెల 25న సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని ఈ సదస్సుకు పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో యుద్ధం మాదాన్ని ప్రేరేపిస్తూ అనేక దేశాల్లో యుద్ధ సామాగ్రిని అమ్ముకొని తమ ఆర్థిక పరిపుష్టి కోసం ప్రయత్నం చేస్తున్న అమెరికా ప్రత్యక్షంగా ఇరాన్ పైన దాడి చేయడం మూలంగా దాని యొక్క యుద్ధోన్మాదం పరిస్థితి అర్థం అవుతుందని అమెరికా యుద్ధోన్మాద వైఖరిని ఖండిస్తూ రేపు పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జిల్లా కేంద్రంలో ఉంటుందని ఒకవైపు ప్రజాస్వామికవాదులు ప్రపంచ శాంతి వర్ధిల్లాలని కోరుకుంటా ఉంటే దానికి భిన్నంగా అమెరికా ఆయా దేశాల అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవటమే కాక ప్రత్యక్షంగా యుద్ధం ద్వారా ఇరాన్ లో ఉన్న సహజ వనరులపై తమ గుత్తాధిపత్యాన్ని సాధించుకోవడం కోసం అనువాద స్థావరాలపై దాడులు చేయటం సరైనది కాదని ఆయన అన్నారు. అమెరికా దురాహంకార దాడులను ఖండించాలని తెలియజేస్తూ జరిపే ఈ నిరసన కార్యక్రమానికి ప్రజలు ప్రజాసామికవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, కమిటీ సభ్యులు సుజాత, విగ్నేష్, రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ మోకు)ల పంపిణి..!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



రెండో విడుత కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ మోకు )ల పంపిణి కార్యక్రమం సోమవారం మహబూబాబాద్ కలెక్టరేట్ బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బీసి వెల్ఫేర్ డివో నరసింహ స్వామి లబ్ధిదారులైన గీతాకార్మికులకు సెఫ్టీ మోకులను అందజేశారు. ఈ పంపిణి కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ గౌని వెంకన్న, గునిగంటి మోహన్, పెద్ద గూడూరు మండలం బ్రాహ్మణ పెల్లి, నర్సింహులపేట మండలం గుండం రాజు పెల్లి గ్రామాల సొసైటి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సభ్యులు తదితరులున్నారు.

# ఘనంగా సుప్రజ ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు..

## శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు ప్రేమ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

చందానగర్ క్రిస్టల్ గార్డెన్ లో జరిగిన సుప్రజ ప్రవీణ్ పుట్టినరోజు వేడుక లలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని సుప్రజా ప్రవీణ్ ని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకలలో, దుటా రవీంద్రనాథ్ ఠాగూర్ , కమ్మెల నాని, వై .పాండురంగారావు, ఏకే. రావు, పుపల రాము , గాంధీ, వెంకట్, టి . సందీప్, తదితరులు పాల్గొని ప్రవీణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి

## డిపో అభివృద్ధి కి తనవంతు సహాయసహకారాలు అందిస్తాను..

## రీజినల్ మేనేజర్ ఎన్. సుచరిత..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి డిపోలో రీజినల్ మేనేజర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. తనిఖీలో భాగంగా అన్ని విభాగాలను పర్యవేక్షించి సూచనలను చేశారు. ప్రయాణికులకు ఇంకా మెరుగైన సేవలందించాలని డ్రైవర్, కండక్టర్, మెకానిక్ లకు సూచనలు అందించారు. డిపో అభివృద్ధికి తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తానని రీజనల్ మేనేజర్ సుచరిత తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ ఎం. అపర్ణ కల్యాణి, డిపో మేనేజర్ డి హరి, డిపో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, మెకానికల్ ఇంజనీరింగ్ ఎల్. బాలరాజ్, డిపో ఉద్యోగస్తులు, తదితరులు పాల్గొన్నారు..

# నాగులంచలో ప్రధానమంత్రి టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ప్రధానమంత్రి టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ నాగులంచ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈరోజు క్షయ అనుమానిత కేసులను అనగా వారం పైబడిన జ్వరము ఎడతెరపిలేని దగ్గు శరీరం మూడో వంతు బరువు కోల్పోవడం శరీరం లో చెమటలు పట్టడం ఆకలి మందగించడం మొదలైన లక్షణములు ఉన్న వారిని ఈరోజు నాగులంచ గ్రామంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించనైనది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి బాయ్ గారు ఆదేశానుసారం మరియు జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సుబ్బారావు గారు ఆదేశాల మేరకు మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో క్షయ నిర్ధారణ కళ్ళే పరీక్షలు 98 మరియు ఎక్రే పరీక్షలు 12 నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ వేణు మాధవ్ ,సిహెచ్ఓ వీరేందర్ ,హెల్త్ సూపర్వైజర్ లు జ్యోతిరత్న ,కృష్ణారావువు, ఇమామ్ ,సిస్టర్లు సుజాత, నర్సమ్మ ,ఎస్ టి ఎల్ ఎస్ మహేషు, ఐ సి టి సి ఎల్ టి వెంకటేశ్వర్లు,రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ అంబటి శాంతయ్య, ఆశా కార్యకర్తలు సుజాత చిన్న కవిత పెద్ద కవిత నాగేంద్ర ఉమా సరస్వతి మొదలగున వారు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలసి పరిశీలించిన వెంకటేష్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి


124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ లో 18 లక్షల అంచనా వ్యయంతో, పాపమ్మ కాలనీ లో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభించనున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి, వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, జగదీష్, అశోక్, రామకృష్ణ, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు...



# సీఎం సహాయనిది పేదల పాలిట గొప్ప వరం

## టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఓల్డ్ బోయిన్పల్లి చెందిన 1)నసీం ఫర్ దోస్త్ వైఫ్/ఆఫ్ హైదర్ షరీఫ్ కి 60,000 రూపాయల చెక్కు, 2) మూసాపేట్ కి చెందిన సిహెచ్. ఉమా మహేష్ సన్/ఆఫ్ హిహెచ్. త్రిమూర్తి కి 50,000 రూపాయల చెక్కు 3) ఓల్డ్ బోయిన్పల్లి కి చెందిన అయేషా నయీమ్ వైఫ్/ఆఫ్ ఖజానాయుముద్దీన్ కి కి 60,000వేల రూపాయల చెక్కు,4) ఫతేనగర్ డివిజన్లోని ఈ. ఇంద్రాణి కి 60,000 వేల రూపాయల చెక్కు,5) బాలానగర్ డివిజన్లోని పర్వీన్ జహాన్ వైఫ్/ఆఫ్ కాజా నసీర్ అహ్మద్ కి 30,000 వేల రూపాయల చెక్కులు మంజూరైనవి. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగా 2,60,000/- రూపాయలు మంజురు ఐయ్యాయి. ఈ చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మూసాపేటలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కుక్కల రమేష్, ఆయాజ్, అస్లాం , హమీద్ ,రాజ్ పటేల్ కనకయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు..

# ఎన్వైకే కోఆర్డినేటర్ కు డైరీ అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నెహ్రూ యువ కేంద్ర సమన్వయకర్త బి. శైలికి ఫిజికల్ డైరెక్టర్స్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీని అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాంచారి శ్రీనివాస్, రంగు కృష్ణంరాజు ల ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల ఎన్వైకే కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నరేంద్ర చారి, కృష్ణమూర్తి, ఈశ్వర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# కూకట్‌పల్లి సర్కిల్ సంగీత్ నగర్‌లో సెల్లార్‌తో భారీ అక్రమ నిర్మాణం..

- అక్రమ సెల్లార్లు అదనపు అంతస్తులు
- కేవలం జి+3కి అనుమతులు తీసుకొని సెల్లార్, అదనంగా మరో రెండు అంతస్తులు..
- అక్రమ నిర్మాణ దారులకు అధికారులే అండదండలు..
- బల్దీయా ఆదాయనికి భారీ గా గండి కొడుతున్న వైనం
- పట్టించుకొని అధికార యంత్రాంగం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని డివిజన్లో అక్రమ నిర్మాణాలు, భారీగా కొనసాగుతున్నాయి. నిర్మాణదారులు అనుమతిని మించిన అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. అనుమతులు ఒకలా, నిర్మాణాలు మరోలా చేపడుతున్నా అధికారులు స్పందించకపోవడంతో, భారీ నుంచి అతి భారీ నిర్మాణాలు, చేపడుతూ జిహెచ్ఎంసి నిధులకు గండి కొడుతున్నారు. సంబంధిత టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు మాత్రం కూకట్ పల్లి సర్కిల్ 24 పరిధిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు మాత్రం శూన్యం. కూకట్ పల్లి సర్కిల్ సంగీత్ నగర్ ప్లాట్ నెంబర్ 5-5-14 లో కేవలం జి ం3కి అనుమతులు తీసుకొని సెల్లార్, అదనంగా మరో రెండు అంతస్తులు నిర్మిస్తూ, జీహెచ్ ఏం సి ఆదాయనికి భారీగా గండి కొడుతూ, అక్రమ నిర్మాణం, సాగిస్తూ, ప్రభుత్వ ఆదాయనికి గండి కొడుతున్న వైనం. టౌన్ ప్లానింగ్ అధికారులు, అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అధికార సిబ్బంది కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో కనపడకపోవడంతో నిర్మాణదారులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతుంది. కూకట్ పల్లి లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలకు అధికారులే కొండంత అండదండలుగా ఉంటూ తమ కిందస్థాయి సిబ్బంది చేత అక్రమంగా వసూళ్లకు పాల్పడుతూ అక్రమ నిర్మాణాలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. కూకట్ పల్లి సర్కిల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై, తక్షణమే ఉన్నతాధికారులు మేలుకొని కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి, వాటిని కూల్చి వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు...

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
24-06-2025


## కెటిఆర్ చొరవతో తెలంగాణ వాసులకు విముక్తి



మలేషియా జైలులో అన్యాయంగా మగ్గిన ఆరుగురు బాధితుల్లో సోమవారం మరో ముగ్గురు స్వదేశానికి తిరిగి వచ్చారు. నిజామాబాద్ జిల్లా కడెం మండలానికి చెందిన లింగాపూర్ వాసులు రాచకొండ నరేష్, గుండా శ్రీనివాస్, దస్తురాబాద్ మున్యాల్ గ్రామానికి చెందిన యమునూరి రవీందర్ మలేషియా జైలు జీవితం నుంచి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చొరవతో బయటపడ్డారు. ఇంతకు ముందు గత నెలలో ముగ్గురు బాధితులు తిరిగి రావడం, ఇప్పుడు మరో ముగ్గురు స్వదేశానికి చేరుకోవడంలో కెటిఆర్, ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ చేసిన ప్రయత్నాలు ఫలించాయి. జాన్సన్ నాయక్ మలేషియా అధికారులు, ఇరుదేశాల రాయబార కార్యాలయాలతో నిరంతరం సమన్వయం చేస్తూ స్వయంగా మలేషియా వెళ్లి వచ్చారు. వారి విడుదలకు అవసరమైన ఖర్చులను, విమాన ప్రయాణ చార్జీలను ఆయన భరించారు. జైలు జీవితం నుంచి విడుదలైన సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తాము మలేషియా జైల్లో జీవితం అంతమవుతుందని భావించిన వేళ, తమ ఆవేదనను గుర్తించి తమకు ఆశ కగిలించిన కెటిఆర్‌కు, మలేషియా వరకు వచ్చి న్యాయవాదులను నియమించి తమ విముక్తికి కృషి చేసిన జాన్సన్ నాయక్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తాము జీవితాంతం వారికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా వారు భావోద్వేగానికి గురయ్యారు.


# భువనగిరి నియోజకవర్గానికి మహార్దశ

- కోట్లాది రూపాయల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు
- అధికారంలోకి రాక మునుపు కాంగ్రెస్ క్యాడర్‌లో జోష్ ధర్నాలతో హంగామా?
- పార్టీ అధికారంలోకి వచ్చాక క్యాడర్‌లో చల్లబడ్డ జోష్??
- సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకుపోయే ప్రచార సభలో కేవలం నాయకులే ప్రత్యక్షం
- ప్రతి నాయకుడు తమ వెంట 20 మందిని తరలించిన వేలాది మందితో బృహత్తర కాంగ్రెస్ సభలు
- క్యాడర్‌తో సమన్వయం లేని మండల,పట్టణ స్థాయి నాయకులు
- క్యాడర్ నిరంకుశ వ్యవహారంపై ఆవేదన వ్యక్తపరిచిన ఎమ్మెల్యే
- భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవేదన




టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

చారిత్రాత్మక కాంగ్రెస్ పార్టీ గ్రామీణ ప్రాంతాల నుండి లోతైన పునాదులు కలిగిన ఏకైక రాజకీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ. నాలుగు దశాబ్దాల అనంతరం భువనగిరి నియోజకవర్గం స్వరూపాన్ని మార్చేందుకు నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించారు. చరిత్ర సృష్టించారు. నియోజకవర్గం స్వరూపం మార్చేందుకు, అభివృద్ధి పథంలో తీసుకెళ్లి రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్న తపనతో, అహర్నిశలు కృషి చేస్తూనే నియోజకవర్గ ప్రజల్లో సమాన అవకాశాలు, పోరా స్వేచ్ఛ మానవత్వం, సామాజిక స్త్రీరీకరణ కోసం, కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో కార్యకర్తలు సమతుల్య స్థాపన కోసం ఖమ్మం అనిల్ కుమార్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఎన్నికల సమయాన ప్రజలకు తామిచ్చిన వాగ్దానాలను ఒకటి ఒకటిగా అమలుపచ్చేందుకు తమ ప్రజా ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయించి నియోజకవర్గం లోని నాలుగు మండలాలను మోడల్ మండలాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా తాము చేసిన అభివృద్ధి పనులను చెప్పుకునేందుకు భారీ సభలను ఏర్పాటు చేసిన కు నియోజకవర్గంలోని నేతలు వారి స్వార్థాని వదిలి ప్రతి మండలం నుండి, ప్రతి మున్సిపాలిటీ పరిధి నుండి, గ్రామాల నుండి భారీ స్థాయిలో ప్రజల తరలించి కృషి చేసినట్లయితే తమ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న అభివృద్ధి పనులను వివరంగా చెప్పుకోవాల్సి ఉండేదని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. కానీ తమ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు చూపిన ఉత్సాహాన్ని చూపుటల్లో నిరాశక్తత చూపటం సమంజసం కాదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణాన మున్సిపాలిలలో, గ్రామీణ ప్రాంతా లలో గతంలో ప్రాతినిధ్యం వహించిన మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేయడం మర్చి, తామట్టి తామే మళ్లీ బడిలో దిగుతామన్న ఆలోచనతో తామే లీడర్లుగా చలామణి అయ్యేందుకు పోటీపడుతున్నారు తప్ప సభలను విజయవంతం చేయాలన్న ఆలోచనను మరిచి పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.



### భువనగిరి నియోజకవర్గ స్వరూపాన్ని మారుస్తా?

సుదీర్ఘకాలంగా భువనగిరి నియోజకవర్గానికి గతంలో ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు ప్రజలు ఆశించిన స్థాయిలో నియోజకవర్గానికి అభివృద్ధి పరచలేకపోయారని కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. నియోజకవర్గ ప్రజలు కుల మతాలకతీతంగా, వరక విభేతాల కతీతంగా తమ గెలుపు కోసం కృషి చేసిన వారి కి బోనీరు నియోజకవర్గ స్వరూపాన్ని మార్చి అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వంతో కోట్లాది రూపాయల నిధులను తెచ్చేందుకు అనతి కాలంలోనే కృషి చేస్తున్నారని ఆయన టైమ్స్ ఆఫ్ వార్తతో ఆయన వివరించారు. ముసి పారివాహక ప్రాంతానికి కాలుష్యరహిత ప్రాంతంగా తీర్చి దిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేశారని ఎమ్మెల్యే వివరించారు. రూ.269 కోట్లతో బునాదిగాని కాలువ అభివృద్ధి పనులతో పాటు పిల్లాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాల్వను ఆధునికరించేందుకు కోట్లాది రూపాయలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మందులు చేసిందని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో హెచ్ఎండిఎ మిగతా భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.13.60 కోట్లు, మండలం లోని గ్రామాల అభివృద్ధి కోసం రూ.9.50 కోట్ల నిధులతో పాటు, పోచంపల్లి పట్టణ, మండలంలోని గ్రామాల అభివృద్ధి కోసం 17 కోట్లు, అదేవిధంగా బీబీనగర్ వలిగొండ మండలంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. అంతేగాక తమ నియోజకవర్గంలోని పేద ప్రజల సొంతింటి కల నెరవేరేందుకు వేలాది ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అర్హులైన వారందరికీ అందజేశామని, అదేవిధంగా పేద ప్రజల సౌకర్యార్థం కోట్లాది రూపాయల విలువచేసే, సీఎం ఆర్ ఎఫ్ నిధుల మంజూరు చెక్కులను పంపిణీ చేయడమే గాక కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. అంతేగాక అధిష్టానం ఆదేశాలు కనబడడం గా తమ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ని సంస్థగతంగా నిర్మాణానికి కృషి చేస్తున్నవని తెలిపారు. ఈ పరిస్థితులలో నియోజకవర్గం లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజలు తీసుకుపోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలు పునిచ్చారు. భువనగిరిలోని గంజ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిన్నర అవుతున్నా.. ఏం చేస్తున్నారు?

మొదటి పేజీ తరువాయి)..




ప్రభుత్వం తెలిపిందని మరి ఇప్పటి వరకు ఎందుకు నిర్వహించలేదని హైకోర్టు నిలదీసింది. రాష్ట్రంలో కులగణన సర్వే కారణంగా జాప్యం జరిగిందని, మరో 30 రోజుల గడువు కావాలని ప్రభుత్వం తరపున న్యాయవాది ధర్మాసనాన్ని కోరగా, నిబంధనల ప్రకారం ఎన్నికలు జరపకుండా ఏం చేస్తున్నారని ఎన్నికల సంఘాన్ని హైకోర్టు నిలదీసింది. ప్రభుత్వం ఆలస్యం చేస్తే సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎన్నికలు నిర్వహించే అధికారం రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఉంది కదా అని హైకోర్టు ప్రశ్నించింది. దీంతో పోలింగ్ కేంద్రాలు, భద్రత వంటి అంశాల్లో ప్రభుత్వ సహకారం అవసరమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. ప్రభుత్వం తమ ప్రక్రియను పూర్తి చేస్తే ఎన్నికల నిర్వహణ చేపడతామని స్పష్టం చేసింది. ఎన్నికలు నిర్వహించడానికి 60 రోజుల గడువు కావాలని ఎన్నికల సంఘం కోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది.

## భారీ నష్టాల్లో మార్కెట్లు..

ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం, హర్మూజ్ జలమార్గం మూసివేత వంటి కారణాల వల్ల దేశీయ స్టాక్‌మార్కెట్లు నష్టాలను చవిచూశాయి. ఇరాన్‌పై అమెరికా దాడుల కారణంగా మార్కెట్లు తీవ్ర హెచ్చుతగ్గులకు గురయ్యాయి. ప్రారంభంలో భారీ నష్టాలను చూసినప్పటికీ ఆఖరి సమయంలో మార్కెట్లు కోలుకున్నాయి. సోమవారం మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 511 పాయింట్లు తగ్గి 81,897 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 141 పాయింట్లు తగ్గి 24,972 వద్ద స్థిరపడింది. 30 సెన్సెక్స్ స్టాక్స్‌లో 9 పెరిగాయి, 21 పడిపోయాయి. హెచ్‌సిఎల్ టెక్, ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టి షేర్లు 2.3% తగ్గాయి. ట్రెంట్, బిఇఎల్ 3.4 శాతం పెరిగాయి. నిఫ్టీలోని 50 స్టాక్‌లలో 35 నష్టాలతో ముగిశాయి. ఎన్ఎస్ఇ ఐటి ఇండెక్స్ 1.48 శాతం, ఆటో 0.92 శాతం, ఎఫ్ఎంసిజి 0.74 శాతం తగ్గాయి. మీడియా 4.39 శాతం పెరిగింది. మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ కూడా లాభాలతో ముగిశాయి.

## కోర్టు తీర్పు ప్రకారం స్థానిక ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి)..

సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద రైతుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంత్రులు తెలిపారు. అలాగే అన్ని మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బనకచర్లపై చర్చలకు ఏపీ సీఎం చంద్రబాబునాయుడిని ఆహ్వానించాలనే అంశం మంత్రివర్గంలో ప్రస్తావనకు రాలేదని సమాచారం. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను నవంబర్ 9న ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించేందుకు గతంలో రెండు రాష్ట్రాల ఉన్నతాధికారులతో రెండు కమిటీలను ఏర్పాటు చేశారనీ, ప్రస్తుతం ఆ కమిటీల స్థాయిలో చర్చలు జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది. అలాగే ప్రతి నెలా రెండు సార్లు మంత్రివర్గ సమావేశం జరపాలని తీర్మానించారు. కేంద్ర ప్రభుత్వ నిర్దేశిత విజన్ 2047 కు అనుగుణంగా రాష్ట్రం ప్రభుత్వం తన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ముందుకెళ్లాలనీ, దానికోసం సలహా మండలి ఏర్పాటు చేయాలని మంత్రివర్గంలో నిర్ణయించారు. డిసెంబరు 9న తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీని ఆవిష్కరించాలని నిర్ణయించారు. మహబూబ్‌నగర్‌లో బాసర ట్రిబుల్‌ఐటీ క్యాంపస్ ఏర్పాటు, హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్టు వివరించారు. క్యాన్సర్‌పై అవగాహన కోసం ఆ రంగంలో ప్రముఖ వైద్యులు నోరి దత్తాత్రేయుడిని సలహాదారుగా నియమించాలని నిర్ణయించారు. సంగారెడ్డి జిల్లాలో రెండు కొత్త మున్సిపాల్టీలు ఏర్పాటు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ అప్‌గ్రేడ్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల అంశం కోర్టు పరిధిలో ఉందనీ, కోర్టు తీర్పు ప్రకారం నడుచుంటామని తెలిపారు.

# నేడు రైతు నేస్తం..

మొదటి పేజీ తరువాయి)..

వరుసగా నిధుల విడుదల : రైతు భరోసా నిధుల విడుదలలో భాగంగా మొదటి రోజు రెండు ఎకరాల వరకు రూ.2,349.83 కోట్లు, రెండవ రోజు మూడు ఎకరాల వరకు రూ.3,901.73 కోట్లు, మూడవ రోజు నాలుగు ఎకరాల వరకు రూ.5,215.26 కోట్లు, నాలుగో రోజు ఐదు ఎకరాల వరకు రూ.6,404.70 కోట్లు, ఐదవ రోజు ఏడు ఎకరాల వరకు రూ.7,310.59 కోట్లు, ఆరవ రోజు తొమ్మిది ఎకరాల వరకు రూ.7,770.83 కోట్లు, ఏడవ రోజు పదిహేను ఎకరాల వరకు రూ.8,284.66 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తుమ్మల వివరించారు. ఇంత తక్కువ రోజుల్లోనే రైతుభరోసా నిధుల రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం రాష్ట్ర చరిత్రలోనే మొట్ట మొదటిసారని తెలిపారు.

రైతుల్లో ఆనందం : రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేకున్నప్పటికీ రైతు సంక్షేమంలో ప్రభుత్వం ఎక్కడా రాజీ పడకుండా వానాకాలం రైతుభరోసా పథకాన్ని పూర్తిచేసిన ఘతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, ఇంతకు ముందు రెండు నుంచి నాలుగు నెలల సమయం పట్టేదని కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం తొమ్మిది రోజుల్లోనే పూర్తి చేసి రైతు కుటుంబాల్లో ఉత్సాహాన్ని నింపామని చెప్పారు.

పద్రాగస్టులోగా రుణమాఫీ చేశాం : తాము మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ కూడా చెప్పినట్టుగానే ఆగస్టు 15వ తేదీ లోగా పూర్తి చేశామని మంత్రి తుమ్మల గుర్తుచేశారు. దేశంలో ఇతర



ఏఒక్క రాష్ట్రం అమలు చేయనివిధంగా సన్నాలకు మద్ధతు ధరపై రూ.500 బోనస్ ప్రకటించామని, తద్వారా అదనంగా 2 వేల కోట్లకు పైగా రైతులు లబ్ధి పొందారని మంత్రి తుమ్మల తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, చేయకపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా రైతులు పండిన ప్రతి పంటను సేకరిస్తుందన్నారు. తమది ఇందిరమ్మ రాజ్యం అని, ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని తమ ప్రభుత్వం ఆచరణలో రుజువు చేసిందన్నారు. రైతు భరోసా ద్వారా అందుకున్న నిధులను రైతులు పంట పెట్టుబడులకు వాడుకొని, మంచి పంటలు పండించుకోవాలని మంత్రిసూచించారు.

దురుద్దేశ్యంతోనే విమర్శలు

రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని కానీ, ఇవేమీ కనబడని ప్రతిపక్ష నాయకులు దురుద్దేశ్యంతో ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని మంత్రి తుమ్మల విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న మంచిని గుర్తించి విమర్శలు మానుకోవాలని మంత్రి తుమ్మల వివపక్షాలకు సూచించారు. రైతుల సంక్షేమమే మాకు తొలి ప్రాధాన్యత అని, దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తామందరం కలిసి పనిచేస్తున్నామన్నారు.

## అమెరికాపై ఇరాన్ ప్రతీకారం

మొదటి పేజీ తరువాయి)..

వైట్‌హౌస్‌లోని ప్రత్యేక సిట్యుయేషన్ రూంలో రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్, సైనికాధికారులు, ఉన్నత స్థాయి సలహాదార్లతో భేటీ అయ్యారు. అమెరికా తీవ్రస్థాయి అతిక్రమణలకు పాల్పడినందున తాము సాగించే ప్రతీకార దాడులు ఆరంభమయ్యాయనిఇరాన్ అధికారిక టీవీ ప్రకటించింది. దోహాపై దాడుల గురించి ఇరాన్ జాతీయ భద్రతా మండలి ప్రకటన వెలువరించింది. తమ దేశంపై అమెరికా ఆరు క్షిపణులను ప్రయోగించినందున తాము కూడా ఇదే సంఖ్యలో మిస్సైల్స్ వాడినట్లు తెలిపారు. ఖతార్ రాజధాని దోహా మీదుగానే అమెరికా ఇతర దేశాలకు పలు విమానాలు వెళ్లుతాయి. గల్ఫ్ ప్రాంతంలోని విమానాల ప్రయాణ కూడలి కేంద్రంగా దోహాకు పేరుంది. ఇరాన్ ప్రతీకార దాడుల తరువాత దోహాలో హై అలర్ట్ ప్రకటించారు. స్కూళ్లు, కార్యాలయాలు మూసివేశారు. ట్రాఫిక్ స్తంభించిపోయింది. ప్రజలు తదుపరి సమాచారం వరకూ ఇండ్లలోనే ఉండాలని మైకలలో సందేశాలు వెలువరించారు. ఖతార్‌తో పాటు ఇరాక్, ఉక్రెయిన్ ఇతర ప్రాంతాలలో కూడా అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులకు దిగినట్లు వెల్లడైంది. వీటి వివరాలు వెల్లడికాలేదు. ఇరాక్‌లోని ఐన్ అల్ అసాద్‌లో ఉన్న అమెరికా ఎయిర్‌బేస్ వద్ద ఉన్న వైమానిక రక్షణ వ్యవస్థను రక్షించుకునేందుకు అమెరికా రక్షణ వర్గాలు చర్యలు చేపట్టాయి. ఈ మేరకు వైట్‌హౌస్ ప్రకటన వెలువరించింది.



PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999